# సూర్య

చిత్తూరు | తిరుపతి

మంగళవారం | 20 ఫిబ్రవరి 2024 | పేజీలు 8


ఖద్దరు కనుసన్నల్లో

# ఖాకీల బదిలీ

అయిన వారికి అందలం?... ఉమ్మడి చిత్తూరు జిల్లా దాటని సిఐ లు, డిఎస్‌పి లు



ఎన్నికల వేళ....
గత 3 సంవత్సరాలుగా ఒకే సర్కిల్, ఒకే డివిజన్‌లో 3 ఏళ్లకు పైబడి పని చేస్తున్నా...సొంత జిల్లాలో వున్నా...అధికార పార్టీ అడుగు జాడల్లో నడుస్తున్న పోలీస్ అధికారులను తక్షణం బదిలీ చేయాలని సాక్షాత్తు ఎన్నికల సంఘం ఆదేశించింది...అయితే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరిగిన పోలీస్ బదిలీలు పూర్తిగా ఖద్దరు కనుసన్నల్లోనే జరిగాయి..

ఉదాహరణకు గత 10 సంవత్సరాలుగా చిత్తూరు, తి రు పతి జిల్లాలో సి ఐ నుంచి డి ఎస్ పి వరకు తిష్ట వేసి పనిచేస్తున్న డి ఎస్ పి సుదాకర రెడ్డిని ఇటీవల ప్రభుత్వం ఆళ్లగడ్డకు బదిలీ చేసింది..కానీ అధికార పార్టీకి అన్ని వి ధాలా అనుకూలంగా ఉండడం తో లూప్ లైన్ ముసుగు పేరిట మళ్ళీ ఒక మంత్రి పట్టు పత్తి మళ్ళీ చిత్తూరు జి ల్లాలోని ఎస్ బి డి ఎస్ పి గా నియమించుకున్నారు. ఇప్ప టివరకు ఆయన చిత్తూరు, పలమనేరు డి ఎస్ పి గా పని చేశారు..ఒకే జిల్లాలో గత 5 ఏళ్లుగా పనిచేసి అధికార పార్టీకి అన్ని చక్కబెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి ..అలాగే మరో ఇద్దరు డి ఎస్ పిలు, 3 సి ఐ లను లూప్ లైన్ పేరుతో పనిచేస్తున్న జిల్లాకే నియమించుకున్నారు .మూడేళ్ల పాటు ఎన్నికల విధులుఆ నిబంధనల్లోని అవకాశా లను అనువుగా చేసుకుని ఎన్నికల వేళ అధికార పార్టీకి కావాల్సిన వారిని ఇక్కడే లూప్‌లైన్‌లో పోస్టింగ్‌లో ఉంచారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. వైకాపా ప్రభుత్వం కొలువైనప్పటి నుంచి నేటి వరకు శాంతి భద్రతల విధు లు నిర్వహించిన కొందరు సీఐలను ఇదే జిల్లా కేంద్రం లోని లూప్‌లైన్ విభాగాల్లో పోస్టింగ్‌లో పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడేళ్లపాటు శాంతిభద్రతల విధు లు నిర్వ హించే సీఐలను బదిలీ చేసినప్పటికీ తిరుమల - 1 టౌన్ సీఐ జగన్‌మోహన్‌రెడ్డిని మాత్రం అ దే స్థానంలో కొనసాగించారు.

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)

మిగతా 2లో



## వి.ఆర్ ఓ సిద్దయ్య

# చమత్కారం

- ఒకరి పేరున గల భూమి? ఇంకోక్కరి పేరున మార్పు
- పైసలిస్తే మందు పోయిస్తే ఏమైనా చేస్తాడు
- ఇటువంటి వారిని విధుల నుండి తొలగించాలి
- రైతు డిమాండ్
- మా భూమిని మాకు ఇప్పించండి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని చారాల గ్రామ పంచాయతీలో గ్రామ రెవిన్యూ అధికారి లీలులు త్రవ్వేకొద్ది బయట పడుచున్నాయి.గ్రామానికి చెందిన కుళ్ళాయి వెంకట్రమణ తండ్రి కుళ్ళాయి చెన్నప్పకు సర్వేనెంబర్ 112/29 లో గత 20 సంవత్సరాల క్రితమే ప్రభుత్వం డి.ఫాం పట్టా ఇచ్చిందని సదరు భూమి ని వీళ్ళు గత 50-60 సంవత్సరాలుగా అనుభవిస్తున్నారని,అదే భూమిలో కుళ్ళాయి వెంకట్రమణ తల్లి మునెమ్మ ,తండ్రి చెన్నప్ప,అన్న మునివెంకటప్ప,వదిన మునివెంకటమ్మలను ఖననం చేశామని ఐతే నేడు సదరు భూమిని రాజకీయ పలుకుబడితో పైసలు తీసుకొని,మందులు తీసుకొని వేరేవారి పేరున డి.ఫాం పట్టాను గ్రామ రెవిన్యూ అధికారి సిద్దయ్య చేశాడని కుళ్ళాయి వెంకట్రమణ వాపోయాడు.

2లో..

## విద్యా, వైద్యం నాన్న లక్ష్యం

పులివర్తి వినీల్



3లో..

తిరుపతిలో

## మునిసిపల్ పార్కులు శుభ్రంగా ఉంచండి

**తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరంలోని మునిసి పల్ పార్కులను శుభ్రంగా వుంచా లని, పార్కుల్లో మరమ్మత్తులు చేపట్టాలని అధికారులనుద్దేశించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ అన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ అర్జీలను స్వీకరించారు.

మిగతా 2లో



అభివృద్ధి చేస్తున్న

## జగనన్నకు అండగా వుందాము

**ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి**



2లో..

పేద ప్రజల అభివృద్ధి కోసం, రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పయనిస్తున్న వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి మనమంతా అండగా వుండాలని తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

మూడుపువ్వులు-ఆరుకాయలుగా

# మద్యం వ్యాపారం

**నిద్రావస్థలో అధికార యంత్రాంగం**

**మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ శాఖ**

మండలంలోని శెట్టిపేట గ్రామ పంచాయతీ పరిధిలో శెట్టిపేట,మేకలదిన్నే పల్లి నందు అక్రమ కర్ణాటక మద్యం వ్యాపారం మూడు పువ్వులు - ఆరు కాయలుగా విరాజిల్లుతు ంది.ఇక్కడ కర్ణాటక మద్యం అమ్మేవాళ్ళను ఎక్సైజ్ సిబ్బంది ఇలా పట్టు కొని వెళ్ళి అలా వదిలేస్తున్నారు.తీర పట్టుబడిన వాళ్ళు మామూళ్ళు ఇచి,లేదా లంచాలు ఇచ్చి తమ పైనన ఎటువంటి కేసులు లేకుండా చేసుకుంటున్నారనడంలో సందేహం లేదు.

చౌడేపల్లి (మేజర్ న్యూస్)

2లో..



# ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకండి

**జిల్లా ఎస్పీ మలిక గర్గ్**



2లో..

జనరంజకం..

## 57 నెలల సీఎం జగన్ పాలన

**చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు**

**అవినీతికి ఆస్కారం లేకుండా..సంక్షేమలు**

**తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

5లో..



## అభివృద్ధి చేస్తున్న జగనన్నకు అండగా వుందాము



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...**పేద ప్రజల అభివృద్ధి కోసం, రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పయనిస్తున్న వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి మనమంతా అండగా వుండాలని తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి విజ్ఞప్తి చేసారు. తిరుపతి నగరంలో సోమవారం అంబేద్కర్ భవనంలో ఎన్.జి.ఓస్ వైస్ ప్రెసిడెంట్, రుయా ఆసుపత్రి నైనార్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో, అదేవిధంగా 35వ డివిజన్ స్థానికులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ పథకాలు, సేవలు నేరుగా ప్రజల వద్దకు తీసుకొచ్చిన జగనన్నకు అండగా నిలుద్దామన్నారు. మన పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న జగనన్న కావాలా, పిల్లలకు ఇంగ్లీషు మీడియం ఎందుకనే చంద్రబాబు కావాలో ఆలోచించుకోవాలని, మీరు ఆలోచించి వేసే ఓటు మీ పిల్లల భవిషత్తును నిర్ణయిస్తుందన్నారు. తిరుపతి నగరంలో ప్రజా అభివృద్ధికై 18 మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావడంతో బాటు, నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేసామని, ట్రాఫిక్ రద్దిని తగ్గించేందుకు ఫ్రీ లెఫ్టులను తీసుకురావడం జరిగిందన్నారు. మీరంతా రానున్న ఎన్నికల్లో తనని తిరుపతి ఎమ్మెల్యేగా గెలిపిస్తే తిరుపతిని మరింత అభివృద్ధి చేస్తానని మీకు మాట ఇస్తున్నానని భూమన అభినయ్ రెడ్డి స్పష్టం చేసారు.

## వి.ఆర్ ఓ సిద్దయ్య చమత్కారం

కావున వెంటనే రెవిన్యూ అధికారులు సదరు భూమిని తన పేరున మార్చాలని ఆయన అన్నారు.అంతే కాకుండా చారాల గ్రామరెవిన్యూ అధికారిగా సిద్దయ్య వచ్చినప్పటి నుండి ఇలా అసైన్ మెంట్ భూములు,సెటిల్ మెంట్ భూములు ఎందరివో ఒకరి పేరున గల భూములను ఇంకోక్కరి పేరున మార్చివేశాడు.ఈ మద్య ఇటువంటి పిర్యాదులు ఎక్కువైనాయి.కావున ఉన్నతాధికారులు వెంటనే వి.ఆర్.ఓ ను శాశ్వతంగా విధుల నుండి తొలగించాలి.

## ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడి దుర్మార్గం.!

### -ఖండించిన వామపక్షాలు ...కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన



**తిరుపతి (అర్బన్) (మేజర్ న్యూస్)...**అనంతపురం జిల్లా రాప్తాడు లో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ మీద వైసిపి రౌడీ మూక దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ,సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి అన్నారు.ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణ పై దాడి చేసిన వైసిపి అల్లరి మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీ నేతలు జిల్లా కలెక్టరేట్ వద్ద ప్ల కార్డులు చేతబట్టి ఆందోళన చేశారు. మీడియాపై దాడి సిగ్గు సిగ్గు..ఫోటో జర్నలిస్ట్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విధి నిర్వహణలో భాగంగా సీఎం సభలో ఫోటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసిపి రౌడీలు దాడి చేయడం అమానుషం, ఇది పిరికిపంద చర్య అన్నారు.జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని..ఈ సంఘటన బట్టి చూస్తే అర్థమవుతుందన్నారు.వేలాది మంది చూస్తుండగా వైసిపి వారు ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం,వారిని అడ్డుకోకపోవడం కూడా దుర్మార్గమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పోలీసు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ప్రజాస్వామ్యాన్ని, చట్టాలను ఏమాత్రం గౌరవించకుండా వైసీపీ నేతలు,కార్యకర్తలు దాడులు చేయడం పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫోటో జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు.పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టులకు రక్షణగా నిలవాలని,ఈ ఘటనలో దోషులను తక్షణమే అరెస్టు చేయాలని డిఆర్ఓ పెంచల కిషోర్ కి వినతి పత్రం అందించారు.ఈ నిరసన ప్రదర్శనలో వామపక్ష పార్టీ నేతలు చిన్నం పెంచలయ్య, సాయి లక్ష్మి,జయచంద్ర, సుబ్రహ్మణ్యం,సుమన్, నీలకంఠం పలువురు సిపిఎం,సిపిఐ నేతలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి - బియ్యపు వాణి రెడ్డి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:**సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం, కురవకన్నేరి, లింగమనాయుడు పల్లి, గుమ్మిడిగంట గ్రామంలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూమరో 2 నెలలలో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు తెలిపారు, బియ్యపు శ్రీవాణి రెడ్డికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ మరియు మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరులు నాయుడు, గంధం శీను, వెంకటరామ నాయుడు, కొప్పుల రమేష్,మురళి, మాజీ ఎంపీటీసీ రత్నశేఖర్, మనోజ్, ఆనంద్, రాజేంద్ర, వెంకటయ్య, సురేష్,కో ఆప్షన్ మెంబర్ ప్రేమ్ కుమార్ చైర్మన్ మణి నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, గంగాధరం, చంద్రబాబు, తిరుపాల్, సుబ్రహ్మణ్యం నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, వెంగల్ రావు, కోగిల మణి వీరస్వామి, సుబ్రహ్మణ్యం రెడ్డి, మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## ఖద్దరు కనుసన్నల్లో ఖాకీల బదిలీ

సుమారు నాలుగన్నరేళ్ల తర్వాత జిల్లా ట్రైనింగ్ సెంటర్ (డీటీసీ) సీఐగా బదిలీ చేశారు. తిరుపతి కో ఆపరేటివ్ ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా పనిచేశారనే ఆరోపణలున్నాయి.

**ఎక్కడి వారు అక్కడే...అదే జిల్లాలో...**రేణిగుంట సీఐగా పనిచేస్తూ మూడున్నరేళ్ల తర్వాత శ్రీకాళహస్తి-1 టౌన్ సీఐగా అంజూయాదవ్ బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం అక్కడే పనిచేస్తున్న ఆమెను డీటీఆర్బీ విభాగానికి బదిలీ చేశారు. రేణిగుంటలో పనిచేస్తున్న సమయంలో పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. శ్రీకాళహస్తిలో జనసేన నాయకు డిని బహిరంగంగా కొట్టిన ఘటన పవన్ కల్యాణ్ సైతం ఆమెపై ఆరోపణలు చేశారు.తిరుపతి తూర్పు పీఎస్‌లో మూడేళ్లు పనిచేసి ప్రస్తుతం తిరుచానూరు పీఎస్ సీఐగా పనిచేస్తున్న బీవీ శివప్రసాద్ రెడ్డిని తిరుపతి స్పెషల్ బ్రాంచ్ సీఐగా బదిలీ చేశారు. కార్పొరేషన్ ఎన్నికల సమయంలో అధికార పార్టీకి అండగా నిలిచారని విమర్శలు ఉన్నాయి. ఆ సమయంలో ఎన్నికల సంఘం అప్పటి తిరుపతి అర్బన్ ఎస్పీ, చిత్తూరు కలెక్టర్‌పై చర్యలు తీసుకుంది.చంద్రగిరి నియోజకవర్గం ఎంఆర్‌పల్లి సీఐగా పనిచేసిన సురేంద్రనాథ్‌రెడ్డి మూడేళ్ల తర్వాత భాకరాపేటకు బదిలీ చేశారు. నాలుగన్నరేళ్లు శాంతిభద్రతల విధులు నిర్వహించినా ప్రస్తుతం పీసీఆర్ విభాగంలో సీఐగా పోస్టింగ్ ఇచ్చా రు. తిరుపతి రూరల్‌లో అధికార వైకాపాకు అండగా నిలిచి ప్రతిపక్ష పార్టీలను ఇబ్బంది పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి.పాకాల, చంద్రగిరి పీఎస్‌లో సుదీర్ఘకాలం పనిచేస్తున్న సీఐ రాజశే ఖర్ ను తిరుమల ఎస్‌బీ విభాగానికి బదిలీ చేశారు. పాకాలలో ప్రతిపక్ష పార్టీల నేతపై కేసులు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. చంద్రగిరి వైకాపా నేతకు దగ్గరగా ఉంటారనే ఆరోపణలు ఉన్నాయి.సీసీఎస్ సీఐ అమరనాథ్ రెడ్డి గాజులమండ్యం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగానూ పనిచేశారు. సు దీర్ఘకాలం శాంతిభద్రతల విధుల్లో ఉన్న ఆయన్ను సైబర్ క్రైమ్, సోష ల్ మీడియా విభాగం సీఐగా పనిచేశారు. ఓ హత్య కేసును ఆత్మహ త్యగా చిత్రీకరించారనే ఆరోపణలపై సస్పెండ్ అయ్యారు. గాజుల మ ండ్యంలో పనిచేసే సమయంలో అధికార పార్టీకి అండగా నిలిచారనే ఆరోపణలున్నాయి.

## మూడుపువ్వులు-ఆరుకాయలుగా మద్యం వ్యాపారం

పట్టుబడిన తర్వాత మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి.ఎవరైనా అధికారులు వస్తున్నారంటే సదురు ఎక్సైజ్ స్టేషన్ నుండి ముందుగానే వీళ్ళకు మెసేజ్ లు వస్తున్నాయి.వీళ్ళు జాగ్రత్త పడుచున్నారు. శెట్టిపేటలో నాలుగైదు కుటుంబాల వారు ఇదే ప్రధాన వృత్తిగా బ్రతుకు చున్నారు.వారు ఎటువంటి వ్యవసాయం చేయరు,ఎటువంటి ఆర్థిక వనరులు లేవు,కేవలం కర్ణాటక మద్యం అమ్మడమే ద్యేయంగా వ్యాపారం మూడు-పువ్వులు వలే అనుదినము చుట్టుప్రక్కల ప్రాంతాల వారు వినియోగదారులు పెరుగుతుండటం ఎక్కువ అయ్యింది .అ ర్థరాత్రిలో కూడా ఫోన్ చేసి చెప్తే వాళ్ళు ఉన్నచోటికే డెలివరీ సైతం ఇస్తున్నారు.ఐతే ఇటువంటి సంఘవిద్రోహ శక్తులను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే దాడులకు సైతం వెనకాడడం లేదు.వీళ్ళు కొందరు రాజకీ య నాయకుల పేర్లు,కొందరు మీడియా పేర్లు చెప్పుకొని పబ్బంగడు పుచున్నారు.ఈ మద్య శెట్టిపేట బస్టాండ్ దగ్గర ఒక వ్యక్తి పూటుగా మద్యం సేవించి నడిరోడ్డు పైన హంగామా సృష్టించాడు.అంతేకాదు ఈ సంస్కృతి కేవలం శెట్టి పేట పంచాయతీ అనుకుంటే మనం ప ప్పులో కాలేసినట్లే చౌడేపల్లి లో రెండు ప్రభుత్వ మద్యం షాపులు ఉన్న నూ కొందరు ప్రవేటు వ్యక్తులు కర్ణాటక అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నటు గుసగుసలు వినిపిస్తున్నాయి .అటువంటి వారు బడాబడా రాజకీయ నాయకుల,మీడియా అండదండలు ఉన్నట్లు తెలుస్తుంది .ఏది ఏమైనా నిఘా విభాగము నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అనతి కాలం లో ఎదగాలని తప్పుడు మార్గాలు ఎంచుకుం టున్నారు.ఇకనైనా అధికారులు నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని గ్రామ మహిళలు అంటున్నారు.

## ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకండి

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్) ... జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ నిర్వహి ంచి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలకు సానుకూ లంగా స్పందించి, ప్రతి ఒక్కరి ఫిర్యాదులను ఖుశలంగా అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి, స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు మరియు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశా రు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్పీ కార్యాలయానికి జిల్లా నలువ ఖాలల నుండి సుమారు 84 మంది వారి స్పందన ద్వారా విన్నవించు కున్నారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్ల నందు పిర్యాదు చేయవచ్చని, వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించి, పరిష్కరించడం జరుగుతుంది అదనపు ఎస్పీ వెంకట్రావు, డీఎస్పీలు శరత్ రాజ్ కుమార్ చంద్రగిరి, సురేంద్రారెడ్డి తిరుపతి, కాటమరాజు దిశ, సిఐలు మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# తిరుపతిలో మునిసిపల్ పార్కులు శుభ్రంగా ఉంచండి : కమిషనర్ అదితి సింగ్

మొదటిపేజీతరువాయి....

స్పందనలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ మజ్జిగ కాలువ వద్ద 7 ఎకరాల్లో నిర్మిస్తున్న భవనాలకు అనుమతులున్నాయా అని పరిశీలించమని ఇదివరకే చెప్పినా, ఇంత వరకు పరిశీలించలేదన్నారు. ఈస్ట్ పోలిస్ స్టేషన్ ప్రక్కనున్న మునిసిపల్ స్థలాన్ని స్వధీనం చేసుకొని సంరక్షించాలని, సీతమ్మ నగర్లో నివాసం వుంటున్న వారికి పన్నులు విధించాలని, శ్రీనివాససేతుపై గ్యాపులను కలపాలని కోరడంతో, అన్ని విషయాలపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ తెలియజేయడం జరిగింది. అనంతరం మునిసిపల్ స్టాండింగ్ కమిటి సభ్యులు, 25 వ వార్డ్ కార్పొరేటర్ నరసింహాచారి వినతిపత్రం ఇస్తూ బాలాజీ కాలనీ శ్మశానవాటికలో కర్మక్రియలు నిర్వహించుకునేందుకు భవనాన్ని, నీటి సౌకర్యాన్ని కల్పించాలని అదేవిధంగా రాయలచెరువు రోడ్డు అండర్ రైల్వే బ్రిడ్జ్ వద్ద కస్తూరి బాయ్ సందు, పల్లివీధిని కలుపుతూ ర్యాంపును నిర్మించాలని కోరగా, కమిషనర్ స్పందిస్తూ అధికారులతో చర్చించి పనులు చేపడుతామన్నారు. సోమవారం జరిగిన డయల్ యువర్ కమిషనర్ కు 10, స్పందనకు 35 సమస్యలపై పిర్యాధులు వచ్చినాయి. మునిసిపల్ పార్కులు చాలా అధ్వానంగా ఉన్నాయని, కొళాయిలు, బాత్రూముల్లో మరమత్తులు చేయించాలనే ఫిర్యాదుపై కమిషనర్ స్పందిస్తూ తిరుపతి నగరంలోని అన్ని మున్సిపల్ పార్కులను పరిశీలించి ఎక్కడెక్కడ మరమ్మతులు ఉన్నాయో ఒక నివేదిక సిద్ధం చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

16,17 వార్డు ల్లో మస్టర్ వేసేందుకు, పనిముట్లు వుంచేందుకు రూ ములు నిర్మించాలని శానిటరి ఇన్స్పెక్టర్లు కోరడ ంతో, పరిశీలించి రూములు నిర్మిస్తామన్నారు. మంచా లవీధిలో కుక్కల బెడద ఎక్కువుగా వున్నదని, కూర పాటి లే అవుట్, కొత్తపల్లి నందు రోడ్లు వేయించా లని, పద్మావతి పురం నుండి రామానుజ సర్కిల్ వంకు ఫ్లై ఓవర్ క్రింద రోడ్లు గుంతలుగా వున్నాయని, పుట్ పాత్ లు ఆక్రమణకు గురైనాయని, సెవెన్ హిల్స్ స్కూల్ ముందర రోడ్డు, కాలువల నిర్మాణ వ్యర్థాల వలన విధ్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని, ఇందిరామైదానం వద్ద టెంకాయ చిప్పలు వేయడం వలన దుర్గందం వస్తున్నదని, అదేవిధంగా కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యా ధులపై కమిషనర్ స్పందిస్తూ పిర్యాధులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, ఫైర్ అధికారి శ్రీనివాసరావు, మేనేజర్ చిట్టిబాబు, సూపర్డెంట్ పి.రవి, అధికారులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల పెంపకంతో అధిక దిగుబడులు సాధించవచ్చు



మాట్లాడుతున్న శ్రీనివాసులు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**రైతులు పుట్టగొడుగులు పెంపకం అధిక దిగుబడులు సాధించవచ్చని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం సోమవారం అన్నూరు పంచాయతీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయంలో అనుబంధ రంగాలైన ఉద్యానవనం, సెరికల్చర్, పుట్టగొడుగుల పెంపకం, అజోల్ల పెంపకం, పూల పెంపకం కూడా పాటిస్తే అధిక రాబడులు పొందవచ్చు అని తెలిపారు. వరి వేరుశనగ, చెరకు, నువ్వుల పంట మేలైన శంకర జాతి రకాల వాడడం ద్వారా అధిక సాధించవచ్చు అని తెలిపారు. రాజ్ క్రిష్ విజ్ఞాన కేంద్రం ద్వారా వ్యవసాయ రంగంలో సాంకేతిక నూతన వరవడులు సాంకేతిక పద్ధతుల ద్వారా గ్రామ అభివృద్ధి కొరకు అన్నూరు గ్రామాన్ని దత్తకు తీసుకోవడం జరిగింది. మహిళా రైతులకు పుట్టగొడుగుల పెంపకం మరియు ఇతర వ్యవసాయ అనుబంధ పరిజ్ఞానం అందించడం ద్వారా స్వయం సమృద్ధి సాధించవచ్చు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త పద్మజ, ఉద్యానవన శాస్త్రవేత్త సుధాకర్, అగ్రోనమి శాస్త్రవేత్త దివ్య, విస్తరణ శాస్త్రవేత్త రామకుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి హేమలత, ఏ ఈ ఓ హేమాద్రి, యూఎస్ఏ మునికృష్ణ రైతు దామోదరం, దొరై తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కుప్పంలో నారా భువనేశ్వరి పర్యాటన

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పంలో రెండు రోజులపాటు నారా భువనేశ్వరి కుప్పం పర్యటిస్తారని సోమవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వెల్లడించారు. నిజం గెలవాలి కార్యక్రమాలలో పాల్గొంటారు. అదేవిధంగా చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో మరణించిన కుటుంబాలను పరామర్శిస్తారని ఆయన తెలిపారు. గుడిపల్లి, శాంతిపురం, రామకుప్పం మండల కేంద్రాలలో అన్న క్యాంటీన్లను భువనేశ్వరి ప్రారంభించనున్నారు. భువనేశ్వరి పర్యటనను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు, విజయవంతం చేయాలని కంచర్ల విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

## విద్యా, వైద్యం నాన్న లక్ష్యం

**- పిల్లల కోసం ప్రత్యేక వైద్య విభాగం**

**- బిబిమెగా మెడికల్ క్యాంపులో పులివర్తి వినీల్**



చిన్నారులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :**తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాలతో, పులివర్తి వినీల్ పర్యవేక్షణలో వారి కోడలు డాక్టర్ పులివర్తి త్రిష్య రెడ్డి నిర్వహిస్తున్న మెగా వైద్యశిబిరంకు అనూహ్య స్పందన వస్తుంది. చిన్నగొట్టిగల్లు మండలం, భాకరాపేటలో డాక్టర్ పులివర్తి త్రిష్య రెడ్డి ఆదివారం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి వినీల్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించాలన్నదే నాన్న(పులివర్తి నాని) లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి 4నెలలకు ఒకసారి మెగా వైద్యశిబిరం నిర్వహిస్తామని వెల్లడించారు. ఇతర వైద్యులతో కాకుండా తన కోడలు డాక్టర్ పులివర్తి త్రిష్య రెడ్డితో నిర్వహించాలన్నదే నాన్న (పులివర్తి నాని) కోరిక అని చెప్పారు. చిన్నపిల్లల డాక్టర్ పులివర్తి త్రిష్య రెడ్డి తన స్నేహితులైన డాక్టర్స్ తో కలిసి క్యాంపు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు, పాములు, విష పురుగులు కారణంగా రోగాలు వ్యాపిస్తున్నాయని పేర్కొన్నారు. స్వచ్ఛమైన తాగునీరు లేక పిల్లలు విరోచనాలు, వాంతులు ఇతర సీజనల్ వ్యాధులతో చిన్నారులు రోగాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసరమైతే పీలేరు, తిరుపతికి హాస్పిటల్ లకు పరుగులు పెట్టే పరిస్థితి నెలకొందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చిన్నగొట్టికల్లు, యర్రావారిపాళెం రెండు మండలాలో చిన్నపిల్లల కోసం ప్రత్యేక వైద్య విభాగం హాస్పిటల్ తీసుకువస్తా మన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఉచిత మెడికల్ క్యాంపు కు ఆధార్ కార్డులు తీసుకోరని, ఒక్క చంద్రగిరి నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటనలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి మనసుతో పిల్లలు కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు. అలాగే మల్టీ విటమిన్ సిరప్, ప్రోటీన్ పౌడర్, దగ్గు మందు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉన్న మెడికల్ కిట్స్ అందజేశామని పులివర్తి వినీల్ చెప్పారు.

## శ్రీకొండమల్లేశ్వరుడికి పాలాభిషేకం

**వెదురుకుప్పం,మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ఎన్ కండ్రిగ గ్రామ సమీపంలోని అరుణగిరి కేత్రములో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లేశ్వర స్వామికి సోమవారం పాలాభిషేకం చేశారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. మధ్యాహ్నం అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## మీడియాపై దాడులు అమానుషం

**చిత్తూరు మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు**

**కలెక్టరేట్ ఎదుట పాత్రికేయులు, టిడిపి నాయకులు ధర్నా**



నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ తదితరులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** మీడియాపై దాడులు అమానుషం అని చిత్తూరు మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు తెలిపారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. నిర్వ హించిన ' సిద్ధం ' ముగింపు సభ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి తెలుగు దినపత్రిక ఫోటోగ్రాఫర్ పై వైకాపా శ్రేణులు దాడి చేయడాన్ని నిరసిస్తూ చిత్తూరు నగరంలోని పాత్రికేయులు సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి టిడిపి నాయకులు తమ మద్దతు ప్రకటించి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారుల తప్పిదాలను ఎప్పటికప్పుడు తమ కలం ద్వారా బహిర్గతం చేస్తున్న పాత్రికేయులపై అధికార పార్టీ శ్రేణులు దాడులు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. సంబంధిత ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేయించాలని కోరారు.

అదేవిధంగా ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వా రిపై నాన్ బెయిలబుల్ వారెంట్ ను జారీ చేసి వెంటనే అరెస్ట్ చే యాలని డిమాండ్ చేశారు. ఇకపై అలాంటి దురదృష్టకర సంఘట నలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మాజీ మేయర్ కటారి హేమలత, టిడిపి సీనియర్ నాయకుడు చంద్రప్రకాష్, చిత్తూరు నగర పాత్రికేయులు పాల్గొన్నారు.

## స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి- డిఆర్ఓ



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా డి ఆర్ ఓ పుల్లయ్య

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**స్పందనలో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డి ఆర్ ఓ బి. పుల్లయ్య పేర్కొన్నారు.ప్రతి సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లో స్పందన హాల్ నందు నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా డి ఆర్ ఓ బి. పుల్లయ్య, నీటి యాజమాన్య సంస్థ, పథకసంచాలకులు ఎన్. రాజశేఖర్, జెడ్పీ సి ఈ ఓ ప్రభాకర రెడ్డి లతో కలసి జిల్లాలోని నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ మేరకు డి ఆర్ ఓ బి. పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, వివిధ శాఖల అధికారులకు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలుగైకొని పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృదేహానికి నివాళి



నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

**వెదురుకుప్పం, మేజం న్యూస్:** మం డలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన పాలిటెక్నికల్ విద్యార్థి శశి (16) ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో సోమవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మృతదేహానికిపూలమాలవేసి నివాళులర్పించారు. మండల టిడిపి పార్టీఅధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, టిడిపి నాయకులు బి ఎం రవి, లోకనాథ్ రెడ్డి, కోలా జై చంద్ర, వరప్రసాద్, రాజగోపాల్, మురగయ్య, దొరబాబు తదిత రులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## జర్నలిస్టులపై దాడులు ఆటవిక చర్య



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న పాత్రికేయులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం ఆటవిక చర్య అని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని పాత్రికేయులు అభివర్ణించారు. అనంతపురంలోని రాప్తాడులో ఆదివారం జరిగిన వైసిపి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై అల్లరి మూకలు దాడి చేయడం పట్ల సోమవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో పాత్రికే యులు నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టవలసిన ప్రభుత్వమే దాడులకు రెచ్చగొట్టడం సబబు కాదన్నారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని పాత్రికేయులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆరు మండలాలకు సంబంధించిన పాత్రికేయులు నిరసనల్లో పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన శ్రీసిటీ డీఎస్పీ



నూతన డిఎస్పీని అభినందిస్తున్న దృశ్యం

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:**శ్రీసిటీ నూతన డీఎస్పీగా జీవీఎస్ పైడేశ్వరరావు సోమవారం ఉదయం భాధ్యతలు స్వీకరించారు.ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన బదిలీలలో ఇప్పటివరకు శ్రీసిటీ డీఎస్పీగా పనిచేసిన జగదీశ్ నాయక్ బాపట్లకు,భీమవరండీ ఎస్పీగా వున్న పైడేశ్వరరావు శ్రీసిటీకి బదిలీ అయ్యారు.ఎస్సై హరి ప్రసాద్,శ్రీసిటీ సెక్యూరిటీ చీఫ్ రమేష్,ఇతర పోలీస్ సిబ్బంది నూతన డీఎస్పీకి శాలువలు కప్పి, పుషాగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రమ్మ మృతదేహానికి నివాళులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ తూర్పు వీధి నివాసి చంద్రమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షురాలు సెల్వి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కాపు యువసేన అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

## తప్పుడు కేసులు పెడితే
# న్యాయ పోరాటం చేస్తాం : ఎమ్మెల్సీ



వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్ :**తెలుగుదేశం పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేయడంతో పాటు రౌడీ షీటర్లుగా నమోదు చేయడం పట్ల టిడిపి అధినేత చంద్రబాబు డిజిపికి రాసిన లేఖను సోమవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం డిఎస్పీ శ్రీధర్‌కు అందజేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేయాలని అధికార పార్టీకి తలొగ్గి టిడిపి శ్రేణుల పై తప్పుడు కేసులు పెడితే న్యాయ పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు
# నిత్యవసర సరుకులు పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**కే ఎస్ బేతేల్ మినిస్ట్రీస్ ట్రస్టు వ్యవస్థాపకులు కే మోజెస్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బెంగళూరు బివిఆర్ రెడ్డి, కారుఎల్ డేవిడ్ సహకారంతో నిరుపేదలైన దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సోమవారం కొర్లగుంట నవోదయ కాలనీలో జరిగిన కార్యక్రమానికి ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తహసునీసా బేగం ముఖ్యఅతిథిగా హాజరై బియ్యం, పప్పు దినుసులు, నూనె, తదితర నిత్యవసర వస్తువులను 25 మంది దివ్యాంగులకు అందజేశారు. అంగవైకల్యంతో జీవనం సాగిస్తున్న దివ్యాంగులకు అండగా నిలిచేందుకే నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదముని, పిడబ్ల్యుడి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్య క్షులు ఏ మురళి, రాష్ట్ర మహిళా నాయకురాలు కే సుగుణమ్మ, జిల్లా అధ్యక్షులు జే మురళి గౌడ్, జిల్లా కమిటీ సెక్రెటరీ శివ, వైస్ ప్రెసిడెంట్ సంపూర్ణమ్మ, అధికార ప్రతినిధి గోవర్ధన్, గౌరవ అధ్యక్షులు సహదేవయ్యా, అడ్వైజర్ శ్రీనివాస్, జిల్లా నాయకులు మోహన్ బాబు, మస్తాన్, అబ్దుల్లా, గుంమ్మ, పిడబ్ల్యుడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా మర్రి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులను అందచేస్తున్న దృశ్యం

# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

## మాజీ ఎమ్మెల్సీ రాజ సింహాలు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**అధికార వైసిపి పార్టీ ఫ్యాన్ రెక్కలు విరచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ రాజ సింహాలు తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు మాట్లాడుతూ దుర్మార్గపు పరిపాలనలో ప్రజలపై పన్నుల బాదుడు, నిత్యవసర వస్తువుల పైన బాదుడు, పెట్రోల్ డీజిల్ ధరల బాదుడు, నాలుగు రెట్లు కరెంట్ చార్జీల బాదుడు, నాలుగు రెట్లు బస్సు చార్జీల బాదుడు, అలాగే పోలవరం నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వంలో 75 శాతం పూర్తిచేస్తే మిగిలిన శాతం పూర్తి చేయలేని అసమర్ధత ముఖ్యమంత్రిని ఇంటికి పంపడానికి మేము సిద్ధం, ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని సర్వనాశనం చేశాడని నిరూపించడానికి మేము సిద్ధం జగన్మోహన్ రెడ్డిని చర్లపల్లి జైలుకు పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ నవరత్నాల ఎన్నికల హామీ పూర్తిగా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించలేని అసమర్ధత ప్రభుత్వం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు అక్రమ అరాచక అసత్య పరిపాలన చేశాడని, విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజు రీయంబర్స్మెంట్ నిలిపివేసి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకోలేక విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసారని నిరూపించడానికి మేము సిద్ధం, వ్యవసాయ శాఖను, ఉద్యానవన శాఖను మూసివేసి రైతులను దగా చేసిందని నిరూపించడానికి మేము సిద్ధం రాష్ట్ర ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని పది సంవత్సరములు వెనక్కి వెళ్లడానికి ఈ ముఖ్యమంత్రి అసమర్ధత పరిపాలన అని నిరూపించడానికి మేము సిద్ధం అని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, నియోజకవర్గం అధ్యక్షులు ప్రభు తేజ, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వర్సిటీకి మంచి రోజులు



వర్సిటీ వి సి భారతి వెల్లడి

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తిరుపతి లో ఉన్న ఒకే ఒక శ్రీ పద్మావతి మహిళా వర్సిటీకి మంచి రోజులు వచ్చాయి అనడం లో ఎలాంటి సందేహం లేదు..గతంలో ఎప్పుడు లేని విదంగా వర్సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దేశంలోని అన్ని వర్సిటీలకు క ంటే పద్మావతి మహిళా వర్సిటీకి కేంద్ర ప్రభుత్వం రూ 100 కోట్లు ప్రాజెక్ట్ ను కేటాయించింది...ఈ మేరకు సోమవారం విసి తనఛాంబర్ లో మీడియా సమా వేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. .దేశం లోని 28 రాష్ట్రాలలో పీఎం ఉషా పథకం కింద 100 కోట్ల ప్రాజెక్టుకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యా ల యం ఎంపికైందన్నారు. దేశంలోని 28 రాష్ట్రాలు, ఏ డు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్నటువం టి విశ్వవి ద్యాలయాల్లో నాక్ గ్రేడ్, బోధన, పరిశోధన ప్రమాణా లు, ప్రామాణిక త ఆధారంగా రూసా నిధులకు పొడి గింపు పతకమైన మేరు పథకం కింద పీఎం ఉష పథ కంలో భాగంగా 100 కోట్ల ప్రాజెక్టును మహిళల వర్సిటీనీ ఎంపిక చేయడం జరిగిందన్నారు. గతంలో 2018 సంవత్స రంలో రూసా నిధుల కింద శ్రీ పద్మా వతి మహిళా విశ్వవిద్యాలయానికి 25 కోట్ల విధులు వచ్చాయని, వాటిని భాగంగా ఒక మహిళల నూతన వసతి సము దాయాన్ని, ఒక కళాశాల భవనాన్ని, ఇతర ల్యాబ్లు ఆధునీకీకరణ అవస్థాపన సౌకర్యాలు, రోడ్లు వంటి వాటికి వినియోగించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎడెక్స్ ఆన్లైన్ పథకంలో దాదాపు ప్రస్తుతానికి మహిళా విశ్వ విద్యాలయంలో 3,000 మంది విద్యార్థులు డిప్లమా కోర్సులలో రిజిస్టర్ చేసుకున్నారని వెల్లడించారు. ఈ 100 కోట్ల ప్రాజెక్టు పిఎం ఉష పథకాన్ని ఆధునీక ీకరణ వర్సిటీలోని వివిధ భవనాలు ల్యాబ్ లు ఆధుని కీకరణ, సాఫ్ట్వేర్, ఇతర సాఫ్ట్ అంశాలపైన సంబం ధి ంచి నూతన భవనాల నిర్మాణం, వసతి సముదా యా లను పెంచడం, అవస్థాపన సౌకర్యాలు పెంచడం కొం ్కు వినియోగిస్తామన్నారు. వర్సిటీలో నూతన కోర్సులు ప్రవేశపెట్టినందుకు, డిప్లమా కోర్సులు కూడా ప్రయ త్నాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఫలవంత మైన విదేశీ విద్య, పరిశోధన సంస్థలతో అవగాహన ఒ ప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు.మహిళా సాధి ్కారత అంశముతో పాటు దేవుని ఆశీస్సులు, మ హిళా వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది పరిశోధకులు ము ఖ్యంగా రిజిస్టర్ ఆచార్య ఎన్. రజిని కృషి ఫలిత ంగా ఈ ప్రాజెక్టు శ్రీ పద్మావతి మహిళా విశ్వవి ద్యానికి రా వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు భవి ష్యత్తులో వర్సిటీకి మరిన్ని ర్యాంకులు వచ్చే ందుకు బోధన, బో ధనేతర సిబ్బంది, పరిశోధకులు అందరూ సహకరిం చాలని కోరారు. మహిళా వర్సిటీ కుల సజీవులు ఆచా ర్య ఎన్. రజిని, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ శ్రీరంజిని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సినీ దర్శకులు విశ్వనాథ్ జయంతి



దర్శకులు విశ్వనాథ్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**తెలుగు సినిమాకు గౌరవాన్ని గుర్తింపు తెచ్చిన గొప్ప దర్శకుడు కళాతపస్వి కే విశ్వనాథ్ అని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం కళాతపస్వి కె విశ్వనాథ్ జయంతి వేడుకలు రాయలసీమ రంగస్థలి కళాకారులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు నటించిన ఆత్మగౌరవం సినిమాతో దర్శకుడుగా తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన కే విశ్వనాథ్ మొదటి సినిమాతోనే నంది అవార్డును గెలుపొందారని గుర్తు చేశారు. భారతీయ కళల నేపథ్యంలో ఆయన తీసిన శంకరాభరణం, సాగర సంగమం, శృతిలయలు, సిరివెన్నెల, స్వర్ణకమలం వంటి సినిమాలను మనదేశంలో సంగీతానికి ఉన్న ప్రాధాన్యతను వివరించాయని కొనియాడారు. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం దాదాసాహెబ్ పాల్కే పురస్కారాన్ని అందజేసిందని అదేవిధంగా పద్మశ్రీ కూడా ఆయనను వరించిందని పేర్కొన్నారు . రంగస్థలం సభ్యులు శాంబోల హరినాథ్, పొన్నాల జేజి రెడ్డి,చంద్రబాబు నాయుడు, ఈశ్వర్, ప్రభాకర్ నాయుడు, జయంత్ కుమార్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



చత్రపతి శివాజీ జయంతివేడుకల్లో పాల్గొన్న పలువురు

**కుప్పం, మేజర్‌న్యూస్ :** శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కుప్పం హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జోరుగా జై శివాజీ జై భవాని అంటూ నినాదాలతో బాణసంచా కాలుస్తూ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, శంకర్ నారాయణ, సుబ్రమణ్యం, మహదేవన్, బెటప్ప, సమితి సభ్యులు పాల్గోన్నారు.

## వైసీపీని వీడి టిడిపీలో చేరిన 25 కుటుంబాలు



పార్టీలోకి అహ్వానిస్తున్న దృశ్యం

**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం మండల పరిధిలోని వేపూరు మిట్టపల్లికి చెందిన 25 మైనార్టీ కుటుంబాలు వైసీపీ నీ వీడి సోవ ంవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారికి ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్, టిడిపి ఇన్చార్జ్ పి.ఎస్ మునిరత్నం తదితరులు పార్టీ కండవా తో స్వాగతం పలికారు. టీడీపీలో చేరిన వారిలో ఎక్స్ సర్పంచ్ ఖాదర్ బాషా, ఎక్స్ ఎంపిటిసి ఇస్మాయిల్ ,హుస్సేన్ సా హెబ్,ఇమాం సాహెబ్,ఖాదర్ బాషా,దస్తగిరి ,ఖాదర్ తదితరులు ఉన్నారు.రానున్న ఎన్నికల్లో కుప్పంలో లక్ష మెజార్టీ లక్ష్యంగా తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని వైసీపీ నుండి టిడిపిలో చేరిన నేతలు పేర్కొన్నారు. చలపతి, లీల వెంకటేష్, మంజు నాథ్, హైదర్ వల్లి, షబీర్ భాష, ఇమ్రాన్ ఖాన్, లోకేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అగ్రస్థానం కల్పించింది టిడిపినే



మాట్లాడుతున్న బ్యాంకు శాంతమ్మ

## ఆస్తులు కోసమే వైసీపీలోకి వెళ్లారా..?తిరుపతి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ సూటి ప్రశ్న

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన నాటి నుంచి నేడు జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మహిళలకు పార్టీలో ఎన్నో ఉన్నత పదవులు ఇచ్చి మహిళలను అగ్రస్థానంలో నిలిచారన్నారు. కేవలం తమ స్వలాభం కోసం అధికారం లేదని పదవులు అనుభవించి పార్టీకి సేవ చేయకుండా నేడు అధికార పార్టీలోకి సంపాదన కోసం వెళ్లారా అని వైసీపీ నాయకులు లతా రాయల్, మంజులను నగర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ సూటిగా ప్రశ్నించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. టిడిపిలో జిల్లా స్థాయిలో పదవులు అనుభవించి తమ సొంత స్వలాభం కోసం పార్టీని వీడి వెళ్లారని, మీరు వెళ్లినంత మాత్రాన పార్టీకి లోటు ఏమీ లేదని, కానీ పదవులు ఇచ్చిన చంద్రబాబును సుగుణమును విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నేడు అధికారంలో ఉండిన వైసీపీకి వెళ్లినవారు అక్కడ సంపాదన కోసం వెళ్లారా పార్టీ సేవ కోసం వెళ్లారా అని, వెళ్లినవాళ్లు రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీలోకి వస్తానంటే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని తేల్చి చెప్పారు.తెలుగుదేశం పార్టీ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఇన్నేళ్లు ఆ పార్టీలో కొనసాగిన వారు వారి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడి వీళ్ళతో వెళుతూ లేనిపోని నిందారోపణలు చేయడం మంచి పద్ధతి కాదని, ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం టిడిపి మేనిఫెస్టోలో 6 పథకాలను ప్రకటించి ఉంటే అందులోనూ ఐదు పథకాలు మహిళలకు సంబంధించినవేనని గుర్తు చేశారు. మహిళలకు అంతటి ప్రాధాన్యతను ఇస్తున్న టిడిపిని వీడి స్వప్రయోజనాల కోసం వెళ్లిపోవడం లతా, మంజుల వారి వ్యక్తిగత విషయం అన్నారు. ఈ సమావేశంలో మహిళ నాయకురాలు జిల్లా నాయకురాలు అనిత, హేమలత, నీలిమ, పార్వతమ్మ, మంగమ్మ, భారతి పాల్గొన్నారు.

# గణాంక నిపుణులను ప్రోత్సహించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటీస్టిక్స్ సెంటర్ తిరుపతికి ఒక అసెట్‌గా నిలుస్తుందని, దీనితో కేంద్రం ద్వారా మరింత మంది గణాంక నిపుణులను ప్రోత్సహించాలని పలువురు వక్తులు అన్నారు. సోమవారం డేటా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఐఎస్పీఎస్ కార్యాలయ గదిని ఎస్వీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ.వి.శ్రీకాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆరంభించారు. ఈ సందర్భంగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటీస్టిక్స్, ఎస్వీ యూనివర్శిటీ స్టాటిస్టిక్స్ పూర్వ విద్యార్థులు సంయుక్తంగా ప్రొఫెసర్ జి. ఎస్.శంకరనారాయణన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అన్నామలై యూనివర్శిటీ వైస్–ఛాన్సలర్, ప్రొఫెసర్ ఆర్ఎం కతిరేశన్, విజ్ఞాన శాస్త్రం ఆధ్యాత్మికతను ఒకేలా చూడాలన్నారు. సైన్స్‌లో సంభావ్యత ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్, డి.భారతి మాట్లాడుతూ డేటా సైన్స్ పరిజ్ఞానం కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్‌గా విభజించబడిందని, ఈ రంగాలు వేర్వేరుగా వివిధ రకాల కెరీర్లకు దారితీస్తున్నాయని తెలిపారు. స్టాటిస్టిక్స్ విభాగంలో ఇలాంటి అంతర్జాతీయ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల నిర్వాహకులను విసి అభినందించారు. ఎస్వీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ.వి.శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మనస్తత్వవేత్తగా గణాంకాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కోల్కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ మాజీ డైరెక్టర్, ప్రధాన వక్త ప్రొ.బి.ఎల్.ఎస్. ప్రకాశరావు డేటా సైన్స్ పూర్తి చిత్రాన్ని డేటా సైన్స్‌లో స్టాటిస్టిక్స్ పాత్రను వివరించారు. ఈ వెంట్ ప్రెసిడెంట్ ప్రొ.ఎ.ఎం.మథై, ఎమెరిటస్ ప్రొఫెసర్, మెక్ గిల్ యూనివర్సిటీ, కెనడా, సముచితమైన సంబంధిత అంశాన్ని సదస్సు థీమ్‌గా ఎంచుకున్నందుకు నిర్వాహకుడిని అభినందించారు. అలాగే ప్రొఫెసర్ ఎం. సంబంధం అట్లాంటా జిఏ, యుఎస్ఏ వాస్తవ ప్రపంచ సమస్యల్లో గణాంకాల ఆవశ్యకతను వివరించారు. వాస్తవ ప్రపంచంలో దాని అనువర్తనాలను వివరించడం ద్వారా వర్ధమాన గణాంకవేత్తలకు జ్ఞానోదయం చేశారు. జి.ఎస్ నటరాజన్ మాజీ సీనియర్ జనరల్ మేనేజర్, మెటీరియల్స్ సుందరం ఫాస్టెనర్స్ లిమిటెడ్, చెన్నై తన జీవిత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా గణాంక నిపుణులు ప్రొఫెసర్ ఆర్ని ఎస్సార్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ మురళీధరన్, ప్రొఫెసర్ ఎం.సంబంధాన్ని సత్కరించారు.



## తిరుపతిలో బాడీ బిల్డింగ్ పోటీలు

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఒలింపిక్ అసోసియేషన్ పర్యవేక్షణ ఆధ్వర్యంలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన మెన్ బాడీ బిల్డింగ్, ఉమెన్ మోడలింగ్ పోటీలను యూత్ హాస్టల్‌లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరప్రసాద్ తెలిపారు. బాడీ బిల్డింగ్ పోటీల్లో 55 కిలోల్లో షేక్ ఫైజాల్, 60 కిలోల్లో శివ, 65 కిలోల్లో గౌస్‌బాషా, 75 కిలోల్లో అనిల్ కుమార్, 80 కిలోల్లో సతీష్, 85 కిలోల్లో తేజ, 90 కిలోల్లో అహ్మద్‌బాషా కైవసం చేసుకున్నారు. విజేతల్లో విజేత శివ కైవసం చేసుకున్నారు. మెన్ ఫిజికల్ పోటీల్లో ఐదుగురు, మెన్ మోడలింగ్ పోటీల్లో ముగ్గురు పాల్గొన్నార న్నారు. ఉమెన్ మోడలింగ్‌లో గాయత్రి, దివ్య, విజయం సాధించారన్నారు. ఈ నెల 24న కడపలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో అ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్వి శివప్రసాద్, కోశాధికారి విజి. అరుల్‌ప్రసాద్, జి.హరి, ఒలింపిక్ అససియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీన్, టూరిజం డైరెక్టర్ రమణ, వూకా విజయ్ కుమార్, డా. శ్రీరాములు, వైయస్ బాబు, ఆంధ్రప్రదేశ్ గవ్నమెంట్ డిగ్రీ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ.నరసింహులు, న్యాయ నిర్ణేతగా టీఏ.భాస్కర్ వ్యవహరించారు.



# జనరంజకం.. 57 నెలల సీఎం జగన్ పాలన

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 57 నెలల జనరంజక పాలనలో చంద్రగిరి నియోజకవర్గంలో చరిత్ర తిరగరాసిందన్నారు. గత నలభై సంవత్సరాలలో జరగని విధంగా అభివృద్ధి జరిగిందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తిరుపతి రూరల్ మండలంలో మోహిత్‌రెడ్డి పర్యటించారు. బ్రాహ్మణపట్టు, ముళ్ళపూడి, కుంట్రపాకం, తనపల్లి, ఓటేరు పంచాయతీలలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్ 'కార్యక్రమానికి ప్రజాదరణ వెల్లువెత్తింది. పార్టీ జెండా ఆవిష్కరణలతో జగన్ నినాదాన్ని చాటారు. జై జగన్ అంటూ పార్టీ శ్రేణులు హోరెత్తించారు. ఆయా పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాలు జాబితా బోర్డ్ ను ఆవిష్కరించారు. కుంట్రపాకం పంచాయతీలో రూ.15 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనం, రూ.14 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రంను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా చెక్కులు అందజేశారు. ముళ్ల పూడి పంచాయతీలో సర్పంచ్ సూరి ఆధ్వర్యంలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భారీ స్థాయిలో స్వాగతం లభించింది. క్రేన్ ద్వారా భారీ గజమాల వేసి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. పుష్ప గుచ్చాలు అందజేస్తూ.. పూలమాలలు వేస్తూ పార్టీ శ్రేణులు అభిమానాన్ని చాటుకున్నారు. ' వై ఏపీ నీడ్స్ జగన్ ' కార్యక్రమ సభకు విచ్చేసిన ప్రజల వద్దకు వెళ్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారికి వినమ్రంగా నమస్కరించారు. బాగున్నారా అంటూ పేరు పేరున పలకరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచన చేస్తే.. నేడు అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూరుస్తున్నట్లు వెల్లడించారు. పథకాలు అమలులో కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడటం లేదు.. అర్హత ఉంటే చాలు అందరికీ అందాలనే ప్రభుత్వం పరితపిస్తుందన్నారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో చంద్రగిరి ప్రజల దశా దిశా మారిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి తలుపు తట్టాయన్నారు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడం వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికే మాత్రమే సాధ్యమైందన్నారు. మరో వైపు దేశం గర్వపడేలా అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు అందజేస్తున్నామని వెల్లడించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థ ద్వారా సార్ధకమైందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని వైఎస్ఆర్ చేయూత, వైయస్సార్ ఆసరా వంటి పథకాలు అమలు చేసిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్న గొప్ప నాయకుడు సీఎం జగన్, ఆయనకు మనమందరం అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయలేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా చేపట్టారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించే ఉద్దేశంతో ప్రతి పంచాయతీలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా మంచినీటిని అందిస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలే నా కుటుంబ సభ్యులని వారి సేవలో తరించరన్నారు. నా తండ్రి బాటలో నడిచేందుకు.. ప్రజా సేవకు అంకితమయ్యేందుకు నేను సిద్ధం.. నన్ను ఆదరించి అక్కున చేర్చుకునేందుకు మీరు సిద్ధమా అంటూ నినదించారు. ప్రజలు కూడా మా ఎమ్మెల్యే మీరే అంటూ అభిమానాన్ని చాటుకున్నారు. ఏమీ అభివృద్ధి చేయలేదంటూ గుడ్డిగా ఆరోపణలు చేసే ప్రతిపక్ష నాయకులు క్షేత్రస్థాయిలో జరిగిందేమిటో చూస్తే అర్థమవుతుందన్నారు. అభివృద్ధి చూసినా విమర్శలకు దిగితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



# ప్రజలను మభ్య పెట్టేందుకే జగన్ బూటకపు ప్రకటనలు

- వైకాపా ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం
- టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వమని అధికారంలోకి వచ్చి దాడులు చేస్తూ దోచుకుని నేడు మళ్ళీ అధికారం కావాలని ప్రజలను మభ్య పెట్టేందుకు జగన్ బూటకపు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, చెప్పిన అబద్ధాలు ఎన్నిసార్లు చెప్పినా ప్రజలు నమ్మరని హితవు పలికారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి విధ్వంస పాలనే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, రాష్ట్రాన్ని ఎవరు అభివృద్ధి చేశారో ఎవరు విధ్వంసం పాలన చేశారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. బూటకపు అబద్ధపు ప్రసంగాలు చేసేది కాదు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని వైసిపి నాయకులను డిమాండ్ చేశారు. సభలు పెట్టి సిద్ధమా అని ప్రజలను అడిగితే 2009లో ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్ జగన్‌కు రాజకీయంగా ఇదే చివరి చాన్సు అన్నారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడతపెట్టాడు. మిగిలిన వాళ్లను 50 రోజుల్లో జగన్‌ను జనం మడత పెడతారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచుకోవడం ఇదేనా జగన్ సంక్షేమమాని ప్రశ్నించారు. అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న వైసీపీ నేతలు రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి చేశారో చెప్పాలని, ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోందన్నారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారని మండిపడ్డారు. జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు అని ఎద్దేవా చేశారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసామని చెప్పుకుంటున్న జగన్ రెడ్డికి సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హత లేదన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సులు లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారని ఆరోపించారు. రానున్న 50 రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంటికి పోవడం తథ్యమని జోస్యం చెప్పారు. వైసీపీ రాష్ట్రంలో అధికారం చేపట్టాక వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని, ఉద్యోగాలు కల్పిస్తామని ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న సీఎం జగన్ ఎందుకు జాబ్ క్యాలెండర్ కోసం బటన్ నొక్కలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు తన స్వలాభ పథకాల కోసం దారి మళ్లించి అభివృద్ధి కుంటు పడటానికి సీఎం కారకులయ్యారన్నారు. అరాచక పాలన రాష్ట్రం నుండి పోవడానికి ప్రజలంతా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతూ ఇంటికి పంపడం ఖాయమన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ సమాజాన్ని జాగృతి పరిచే ముఖ్యమైన సాధనం అయినా మీడియాను నేడు అనగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మీడియా వారిని సైతం భయభ్రాంతులకు గురిచేసేలా కొన్ని సంఘటనలు జరుగుతుండడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, కార్యదర్శి చేజర్ల మనోహర్ ఆచారి, సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు సాంబోలు హరి, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య, మేనేజర్ గిరీష్ పాల్గొన్నారు.



# వైభవంగా నాగ శివలింగేశ్వర విగ్రహాల ప్రతిష్ఠ

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ సమీపంలో వెంకయ్య స్వామి ఆలయంలో ఏలూరుకు చెందిన సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో జ్ఞాన ప్రసూనాంబ శ్రీ నాగ శివ లింగేశ్వర విగ్రహ ప్రతిష్ఠ, గణపతి, సుబ్రహ్మణ్యం స్వామి, దత్తాత్రేయ, సాయిబాబా,108 నాగ శివ లింగాలు ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. వెంకయ్య స్వామి ఆలయ ధర్మకర్త పిజె చంద్రయ్య చెట్టి సారధ్యంలో ఏలూరు సాయిబాబా ట్రస్ట్‌కి చెందిన కొనజేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ చేపట్టారు. అర్చకులు, వేద పండితులు కలశ స్థాపన, హోమ పూజలు జరిపి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదో యుక్తంగా సంప్రదాయ పద్ధతిలో వైభవంగా నిర్వహించారు. మాఘ మాసంలో విశిష్ట పర్వదినమైన ఆరుద్ర నక్షత్రం, ఏకాదశి నాడు పరమేశ్వరుని సన్నిధిలో నాగ శివ లింగేశ్వర వి గ్రహ ప్రతిష్ఠ మహోన్నత కార్యక్రమం వైభవంగా జరిపారు. ఈ విగ్రహ ప్రతిష్ట పూజల్లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని సంప్రదాయ పద్ధతిలో పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు ప్రారంభించి భక్తులకు పంపిణీ చేశారు. వెంకయ్య స్వామి ఆలయ ధర్మకర్త పిజే చంద్రయ్య శెట్టి మాట్లాడుతూ అందరికీ శుభాలు కలగాలని విశిష్ట ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా మహోన్నతమైనదని శివలింగ విగ్రహ ప్రతిష్ఠ చేయడంతో సకల జనాలకు శివయ్య అనుగ్రహం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్యస్వామి ట్రస్టు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



నాగలింగానికి పూజలు నిర్వహిస్తున్న దేవస్థానం చైర్మన్

## ప్రజల ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు

గుడిపాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింత గుంటూరు గ్రామ పరిధిలో సోమవారం ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు డాక్టర్ రశ్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తారని, ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇస్తారన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 97 మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత, శ్రీలక్ష్మి, వనజ, ప్రియాంక, సుజితమ్మ, కోకిల, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూష

## పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్


అన్నదానం చేస్తున్న టిడిపి శ్రేణులు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలో ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ సోమవారం 206వ రోజు మండల పార్టీ అధ్యక్షులు స టుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో బెంగళూరు వాస్తవ్యులు శివగంగా బిల్డర్స్ యజమాని లంకి పల్లి రవినాయుడు వారిచే భోజనం విస్తరణ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న నాయకులు, కార్యదర్శి కిట్టు, సుధాకర్ యాదవ్, జయరాం, సుబ్రహ్మణ్యం, అది కేశవులు, గజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఓం శక్తి ఆలయానికి భూమి పూజ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పరికిదొన రోడ్డులో ఓం శక్తి అమ్మవారి గుడినిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి అమ్మాల్ సావిత్రమ్మ మాట్లాడుతూ మండలంలో గత 15 సంవత్సరాలుగా ఓం శక్తి గుడి నిర్మాణం చేపట్టాలని చాలా ప్రయత్నాలు చేస్తున్నామని, అమ్మవారి కరుణా, కటాక్షం వలన ఈ ఏడు నిర్మాణానికి భూమి పూజ చేశామని, అమ్మవారి గుడి నిర్మాణా నికి దాతలు ముందుకు రావాలని ఆవిడ అన్నారు. ఈ సందర్భంగా భక్తురాలు భవాని పది సిమెంటు భస్తాలు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ స్వామి, శ్రీనివాసులు, భవాని భక్తులు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధి పనులకు తీర్మానం



**ఐరాల, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల అధ్యక్షులు మోహన్ అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరం మండల పరిషత్ నిధులు నుంచి చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చలు జరిపి తీర్మానం చేసినట్లు ఎంపీడీఓ కుసుమ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులు గురించి చర్చించినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు. ఈసమావేశానుకి పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొనట్లు ఎంపీడీఓ తెలిపారు.

## ఫొటోగ్రాఫర్‌పై దాడికి నిరసనగా ర్యాలీ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాప్తాడు లో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడికి నిరసనగా సోమవారం తిరుపతిలో గాంధీ విగ్రహం వద్ద జరిగిన ధర్నాకు విచ్చేసిన ఏపీడబ్ల్యుజే తిరుపతి కెమెరా మెన్ అసోసియేషన్ఎలక్ట్రాన్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలోని రాజకీయ నాయకులతో కలిసి నగర వీధిలో ర్యాలీగా నిరసన ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ సెక్రటరీ లావణ్య కుమార్ ఎం ప్రవీణ్ కుమార్ పీటర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.



# పత్రికా స్వేచ్ఛపై దాడి ప్రజాస్వామ్యానికి సమాధి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ కృష్ణపై దాడి జరిగిన సంఘటన తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యానికి సమాధి కట్టడమే అన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన 'సిద్ధం' సభలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై కొందరు వైసీపీ కార్యకర్తలు దాడి చేయడాన్ని నిరసిస్తూ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని జర్నలిస్టులు ఖండించారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండు చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో మూలస్తంభమైన పత్రికా స్వేచ్ఛను పాలకులు హరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. విచక్షణా రహితంగా దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ ఘనటకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు డిమాండు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టులు ఎన్నో ఉద్యమాలు చూసి వార్తలు రాశారనీ, అయితే ఇలాంటి దారుణ పరిస్థితులు తాము ఎన్నడూ చూడలేదన్నారు. సాగునీటి విషయంలో రాయలసీమకు జరుగుతున్న అన్యాయం గురించి గణాంకాలతో సహా వివరిస్తూ సాధారణ వార్తలు రాసినా నేడు జర్నలిస్టులకు బెదిరింపులు వస్తున్నాయన్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే రాష్ట్రంలో పాలకులు ఎటు పోతున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు తమ తీరు మార్చుకోక పోతే సమాజంలో పీడిత వర్గాల పట్ల పత్రికలు నిలబడటం ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైతం రాజకీయ పార్టీలు పత్రికా స్వేచ్ఛను హరించే పరిస్థితులు కనబడుతున్నందున జర్నలిస్టులు అందరూ ఐకమత్యంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి జర్నలిస్టు తమ హక్కులను కాపాడుకోవడం కోసం ఉద్యమించాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి శరత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శంకరయ్య, ఎంవీ రమణ, వలిపి శ్రీరాములు, అంకయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కామేష్, ప్రధాన కార్యదర్శి చంద్ర, వీసీ వెంకటయ్య, హరీష్, కోటేశ్వరబాబు, కిషోర్, మునికృష్ణరెడ్డి, యాసిన్, చాన్ బేగం, వెంకటేష్, బాలసుబ్రహ్మణ్యం, ఈశ్వరయ్య, జ్ఞానేశ్వర్‌రెడ్డి, శాంతకుమార్, భక్త, వెంకటేశులు, జయశ్యాం, చంద్రశేఖర్, హరిబాబు, శివ, కోట చంద్రశేఖర్, చక్రపాణి, ధనశేఖర్, బాలాజీ, సుదర్శన్ పాల్గొన్నారు.



# నేడు అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం

గుడిపల్లి, మేజర్‌న్యూస్: పేదవాడి కడుపు నింపడానికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగోడి గుండెచప్పుడు నందమూరి తారక రమారావు ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ఆనాడే ప్రతి పేద వాడి ఇంట సంపన్నులకు దీటుగా ప్రతి పేదవాడు బతకాలని ఉద్దేశంతో అతి తక్కువ ధరకు రేషన్ షాపుల్లో బియ్యాన్ని వేయించి ఎంతోమంది నిరుపేద కుటుంబాల కడుపు నింపిన మహానుభావుడు నందమూరి తారకరామారావు ఆశయాలను నిలబెడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ పేరుతో ఐదు రూపాయలకే ఆరోగ్యకరమైన రుచికరమైన ఆహారాన్ని పేదలకు అందించారు. గత ఎన్నికల్లో ప్రభుత్వం మారగానే ఆ అన్న క్యాంటీన్ లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైశాచిక ఆనందంతో కూలదోసి పేదవాడి నోటి కుడును లాగేసుకున్నారని అయినా కూడా తమ నాయకుడికి ఆశయాలు ముందుకు సాగాలనే ఉద్దేశంతో టీడీపీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పలుచోట్ల అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలో కూడా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో మండల అధ్యక్షుడు బాబు నాయుడు అధ్యక్షతన అన్న క్యాంటీన్ ప్రారంభించి మంగళవారం నుండి అన్న క్యాంటీన్ పేదవాడికి అందుబాటులో ఉంటుం దని ప్రతి ఒక్కరి కడుపు నింపే బాధ్యత తాను తీసుకుంటా నని బాబు నాయుడు తెలిపారు. అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి నియోజవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని తమ వంతు సహాయాన్ని అందించాలని గుడిపల్లి మండల అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు.



# టీడీపీ అభివృద్ధికి కృషి చేయండి

**- బొజ్జల రిషిత రెడ్డి**


ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో బొజ్జల రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఈంద్రపల్లి, వాగివేడు, గంగలపూడి గ్రామంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి ఈంద్రపల్లి, వాగివేడు, గంగళపూడి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్య నాయుడు, పాపిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జి హరి, పవన్, రవీంద్రారెడ్డి, బత్తిరెడ్డి, జగదీష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

## పాత్రికేయుడిపై దాడి ఖండిస్తున్నాం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలపై కలమెత్తవచ్చు..ప్రజల వైపు నిలబడవచ్చు అన్న సంకల్పంతో పాత్రికేయం చేపడుతున్న విలేకరులు పత్రికా యాజమాన్యాల స్వప్రయోజనాలకు బలవుతున్నారు. వార్తల సేకరణ పత్రికా, మీడియా సంస్థలే సూచిస్తాయి. వాళ్లకు కావలసినవి సేకరించి ఇవ్వాల్సి వస్తోంది. మనసు ఒప్పుకోకున్న, నొచ్చుకున్న, తప్పనిసరి పరిస్థితుల్లో పాత్రికేయులు వార్తల సమాచారం ఇవ్వాల్సిన దుస్థితి దాపురించింది. దీంతో పత్రిక,మీడియా యాజమాన్యాలను వదిలి పాత్రికేయులపై పార్టీల కార్యకర్తలు పగబడుతున్నారు. అదును చూసి దాడులకు తెగబడుతున్నారు. ఎవరు అధికారంలో ఉన్న, తప్పును తప్పుగా, లోపాన్ని లోపంగా, చూపించడం, రాయడం, విశ్వసనీయతకు నిలువుటద్దంగా మారడం పాత్రికేయుల కర్తవ్యం. జనం కోసం పోరాడే జర్నలిస్టు సైనికులకు జై కొడతారు. రక్షకులుగా మారతారు. నాలుగో స్తంభం కర్తవ్యం నిలబడుతుంది. సమాజ అభివృద్ధి వెల్లువిరుస్తోంది. ఆ దిశగా పాత్రికేయం ముందుకెళ్లాలని కోరుకుందాం. అనంతపురం జిల్లా రాప్తాడులో పాత్రికేయుడిపై అధికార పార్టీ కార్యకర్తల దాడిని తెలుగుదేశం కుటుంబం తీవ్రంగా ఖండిస్తోంది. పాత్రికేయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తుంది. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చౌడేపల్లి ఆర్ఎస్ డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, మునివెంకటప్ప, రెడ్డెప్ప, బాలాజీ, బాబు, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ డీకేటీ పట్టాను రద్దు చేయాలి



**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** అక్రమ డీకేటీ పట్టాను రద్దు చేయాలి మండలంలోని మోరేసి కండ్రిగ గ్రామస్తులు సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామం సమీపంలో సుమారు 10 ఎకరాల పశువుల మేతకు పురంబోకు భూమి ఉందని, ఆ భూమిలో గ్రామంలోని కొందరు రెండున్నర ఎకరాలకు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని ఆరోపించారు. సిపిఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ఆరే లెక్కలు దాకాలో సర్వే నెంబర్ 247/3 పిలో మేతపురం బోకు భూమి10 ఎకరాలు ఉండేదని గత 15 సంవత్సరాలుగా ఆ భూమిని పశువుల మేతగా గ్రామస్తులు ఉపయోగించుకుంటూ ఉండగా, ఆ భూమిలో గ్రామంలోని కొందరు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని, చెట్టు పుట్ట మీద ఉండంగానే సాగులో ఉన్నట్టు అధికారులని తప్పుదోవ పట్టించారని వాపోయారు. గత 15 సంవత్సరాల ముందు కొందరు కబ్జా చేయాలని చూశారనీ, అప్పుడు గ్రామస్తులు అడ్డుపడడంతో వదిలిపెట్టారు అయితే ఇప్పుడు కొందరు రాజకీయ నాయకులు భూస్వాములు అక్రమంగా పట్టాలు పొంది ఉన్నారని వాటిని వెంటనే రద్దు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మోరస్ కండ్రిగ రైతులు, వెంకటేశులు, రవి, శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలి



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ప్రజలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలని రొంపిచెర్ల స్టేట్ బ్యాంక్ మేనేజర్ బి.భాస్కర్ తెలిపారు. సోమవారం రొంపిచెర్ల, పెద్దమల్లెల గ్రామపంచాయతీలలో ప్రజలకు కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ ఆధ్వర్యంలో బ్యాంక్ లలో ఆర్థిక లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, భీమా యోజన అటల్ పెన్షన్ యోజన, సామాజిక భద్రత పథకాలు, ఇన్సురెన్స్ స్కీం ల గురించి, పొదుపు సంఘాల గురించి, సైబర్ నేరాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాకారులు మ్యాజిక్ షో ద్వారా, పాటల ద్వారా తెలియజేసామని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ బ్యాంక్‌లలో అకౌంట్ లు చేసుకొని నగదు లావాదేవీలు చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వం అందజేసే ఆర్థిక సహాయాన్ని అకౌంట్ ల ద్వారా పొందవచ్చని సూచించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచుకొని బ్యాంకుల ద్వారా రుణాలు పొంది జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నూలు రెడ్డెప్ప, వైఎస్సార్సీపీ నాయకులు ప్రేమానందం, బ్యాంక్ సిబ్బంది గిరీష్, ఎమ్.వీ.రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం సభ్యులు రాఘవేంద్ర, మహేశ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ తారకం కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

**- పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు పి అమర్నాథ్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** పరివర్తన స్వచ్చంద సేవా సంస్థ బొజ్జతారకం కాలనీ అభివృద్ధి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం పరిష్కరించుకొని సోమవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయం నందు నగరపాలక సంస్థ పరిధిలోని రెండో వార్డ్‌లో గల కోరమేను గుంట దగ్గర ఉన్న బొజ్జా తారకం కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరి గిందని పి. అమర్నాథ్ తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా దళిత గిరిజన కుటుంబాలు నివాసం ఉన్నప్పటికీ శాశ్వతమైన మురికినీటి కాలువలు, సిమెంట్ రోడ్డు, తాగునీటి పైపులైను, వీధిలైట్లు లేకపోవడంతో పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ విష పురుగుల బారిన పడుతూ అనారోగ్యానికి గురవుతూ ఉండడంతో గతంలో శాసనసభ అసెంబ్లీ కమిటీకి వినతి పత్రం ఇవ్వడంతో ట్రైకార్ సంస్థ, మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా సమస్యల పరిష్కరించుకొని సిఫారసులు కూడా ఇచ్చి ఉన్నారు, కానీ అవి ఇంకా పరిష్కారం అని వారికి వివరించడం జరిగింది. అధికారుల స్పం దిస్తూ మున్సిపల్ కమిషనర్ వారికి సిఫారసు చేసి ఉన్నారు. అలాగే ఈ కాలనీ నందు 20 మంది మహిళలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొబ్బరి పీచుతో దారాలు అల్లడం, డోర్ మేట్ తయారీ, గృహ గృహపకరణాలు తయారీ రెండు నెలల పాటు శిక్షణ తీసుకున్నారు, వీరికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహకార అందించాలని కోరడం జరిగింది. ఈ సమస్యను తిరుపతి మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వారికి సిఫారసు చేసినారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి సంఘం అధ్యక్షులు ఏం బాబు, నాగేంద్ర, ఏ రాజేష్, ఏ వెంకటస్వామి, జె శేఖర్, కే రమాదేవి, కే గంగాదేవి, కాలనీ సభ్యులు, అలాగే పరివర్తన సేవా సంస్థ వాలంటీర్లు జి రమేష్, మహేష్, సురేష్, నాగేషు, దామోదరం, మన్మధ, చంగమ్మ, ముదిరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి పిరికిపంద చర్య

**- ఖండించిన పల్లినేని, గౌస్ బాషా**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** అనంతపురం ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ నాయకుల దాడి ముమ్మాటికి పిరికిపంద చర్యేనని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌష్ బాష ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. చంద్రగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సీఎం జగన్ సిద్ధం సభలో ఫోటోలు తీస్తున్న అనంతపురం ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ నాయకుల దాడిని ఖండించారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకృష్ణ పై దాడికి పాల్పడిన వారిపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వెంటనే కేసు నమోదు చేసి ఆయనకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి చర్యలను సమర్థిస్తూ రానున్న ఎన్నికల్లో ఇలాంటి దాడులకు తమ క్యాడర్‌ను సిద్ధం కావాలన్నట్లుగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పాల్పడడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. జర్నలిస్టులు వృత్తిపరంగా రాజకీయ పార్టీల సభలో సమావేశాలు ఎక్కడ జరిగినా వెళ్లి కవర్ చేయడం సహజమన్నారు. ఈ క్రమంలో రాజకీయ నేతలు జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడడం అమానుషమన్నారు. ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులపై దాడులు ఎక్కువైపోయాయని విమర్శించారు. ప్రతి సమావేశంలోనూ జగన్ విభజించు పాలించనే సిద్ధాంతాన్ని తీసుకొచ్చి



ఓవర్గం మీడియాను దోషిగా చిత్రీకరించడం వల్లే ఆపార్టీ నాయకుల్లో సహనం కోల్పోయి జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై భౌతిక దాడులు జరగకుండా జగన్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి..**

రాప్తాడులో సీఎం జగన్ ప్రసంగిస్తుండగా ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణ ఫోటోలు తీస్తున్న క్రమంలో బహిరంగ సభలో ఉన్న వైసీపీ మూకలు దాడి చేసిన వారిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని జర్నలిస్టులతో కలిసి, టీడీపీ, బీజేపీ, ఎంఆర్పీఎస్ నాయకులు డిమాండ్ చేసారు. సోమవారం చంద్రగిరి తహసీల్దారు కార్యాలయం వద్ద చంద్రగిరి నియోజకవర్గంలోని జర్నలిస్టులు, టీడీపీ, బీజేపీ, ఎంఆర్పీఎస్ నాయకులు దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి, దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, వారిని వెంటనే అరెస్ట్ చేసి, దాడికి గురైన జర్నలిస్టు కృష్ణకు న్యాయం చేయాలని నినాదాలు చేసారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు అమృతకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛను వైసీపీ ప్రభుత్వం హరిస్తుందన్నారు. జర్నలిస్టులను దాడిని ఇంత వరకు వైసీపీ నాయకులు ఖండించకపోవడం విచారకరమన్నారు. ప్రజల పక్షాన పోరాడి, ప్రజల గొంతును ప్రభుత్వానికి అందించే వారధులుపై దాడులు చేయడం, భయభ్రాంతులకు గురిచేయడం హేమమైన చర్య అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, ఎంఆర్పీఎస్, చంద్రగిరి నియోజకవర్గం జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంపై వైసిపి పైశాచిక దాడి

**– తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత డా.జి.దశరధాచారి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార దాహం తీర్చుకోవడానికి అన్నిరకాల అడ్డ దారులు తొక్కుతూ పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకొని ప్రత్యర్థులను భౌతికంగా తుదముట్టడించడమే గెలుపుకు ఏకైక మార్గమనే క్రూరమైన ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఆటవిక పాలనలో భాగంగానే పైశాచికత్వం నిండిన వైసిపి శ్రేణులు ప్రజాస్వామ్య వ్యవస్థ లపై దాడులు చేస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి ఆరోపించారు. తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే క్రమంలో నిన్నటి రోజు ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు



నియోజకవర్గంలో నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు సంబంధించిన వార్తా విశేషాల సేకరణకు వెళ్ళిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసిపి రౌడీ మూకలు పాశవికంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన అమానుష సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా దశరధాచారి ఆరోపించారు. అధికార బలాన్ని ప్రయోగించి వైసిపి సభలకు జనాన్ని బలవంతంగా తరలిస్తున్నప్పటికీ ప్రజలలో ఉన్న వ్యతిరేకత కారణంగా జగన్మోహన్ రెడ్డి ప్రసంగం ప్రారంభం కాగానే ప్రజలు సభాప్రాంగణం నుండి నిష్క్రమించడాన్ని చూసి జీర్ణించుకోలేని వైసిపి శ్రేణులు పాత్రికేయుల పైన, వారి వాహనాల పైన భౌతిక దాడులు చేస్తూ తమ అసహనాన్ని వెలిబుచ్చుతున్నారని దశరధాచారి ఆరోపించారు. పాత్రికేయుల పై జగన్ రెడ్డి బృందం దాడులు చేయడాన్ని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి భాస్కర్ గౌడ్, ఢిల్లీ బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, రామచంద్రయ్య, బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి, చింత గింజల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఆలయ కళ్యాణ మండపం ప్రారంభం..

**వి.కోట, మేజర్‌న్యూస్:** దుర్గామాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. 300 మంది దాతలు రూ.ఒకటి ఐదు కోట్లు విరాళా రూపంలో అందించగా ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపాన్ని నిర్మించారు. వీకోట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మమ్మ మరియు కుమారుడు పి.యన్.నాగరాజు దుర్గామాత కళ్యాణ మండపంకు తన వంతు రూ. లక్ష 1116 సహాయముగా దుర్గామాత ఆలయం నెలకొల్పి 12 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా మూడు రోజులపాటు విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం కళ్యాణమండపని వాస్తు పూజ గోపూజ అనంతరం ప్రారంభించారు. రాత్రికి దుర్గాహోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. హిందూ బంధువులందరికీ అతి తక్కువ ఖర్చుతో కళ్యాణ మండపాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆలయ ధర్మకర్త సుబ్రహ్మణ్యం రాజు మాజీ ధర్మకర్త దామోదర్ రెడ్డి తెలిపారు. జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు వైసీపీ నేతలు సర్పంచులు



ఆలయ కళ్యాణ మండపంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఎంపీటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. రెండవ రోజు మండలములోని మొట్టమొదటిసారిగా దుర్గామాత ఆలయం ఆవరణంలో చండీ హోమం నిర్వహిస్తున్నట్లు కమిటీ తెలిపారు. సాంప్రదాయ వస్త్రధారణతో 108 మంది దంపతులు చండీ హోమంలో పాల్గొంటారని వేద పండితుల మంత్రం జరిగే ఈ క్రతును మండల ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఆన్ లైన్ దరఖాస్తు ప్రక్రియకు మరో వారం రోజుల గడువు

## - జిల్లా కలెక్టర్, డిఎంఎసి చైర్మన్ ఎస్. షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** వివిధ కారణాలతో ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు మరో వారం రోజుల గడువు కేటాయిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, డిఎంఎసి చైర్మన్ ఎస్. షన్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 19వ తేది నుండి ఫిబ్రవరి, 26వ తేదీ వరకు అర్హులైన జర్నలిస్టుల నుండి వెబ్ సైట్ లో దరఖాస్తులను స్వీకరించను న్నట్లు, ఇప్పటికే 6 జనవరి, 2024 వరకు అంటే నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోని వారికి మరియు నమోదు చేసుకున్నప్పటికీ సబ్మిట్ కొట్టని జర్నలిస్టులు ఈ విషయం ను గమనించగలరని తెలిపారు.వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నం బర్ 535ను జారీ చేసిందని,సంబంధిత జీవోలో పేర్కొన్న నిబంధన లకు అనుగుణంగా వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకోని అర్హులైన


మాట్లాడుతున్న కలెక్టర్ సగిలి షన్మోహన్

జర్నలిస్టులు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయి ఉంటే వారంతా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జర్నలిస్టు లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 26 ఫిబ్రవరి, 2024 వరకు నిర్ణీత గడువులోగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఏసీబీకి చిక్కిన వీఆర్వో...

## - రూ.5వేలు లంచం తీసుకుంటూ పట్టుపడ్డ వీఆర్ఓ



**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** కేవీబి పురంలో సోమవారం నిర్వహిం చిన ఏసీబీ దాడుల్లో వీఆర్ఓ పట్టుపడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. కర్లపూడి గ్రామానికి చెందిన రైతు శేఖర్ పెదనాన్న పేరు మీద ఉన్న పొలం కొంత సెటిల్మెంటు, కొంత వోల్టాకు సంబంధించిన పొలం ను తనపైకి మార్చేందుకు పట్టా చేసేందుకు శేఖర్‌ను రూ.20,000 తెమ్మని వీఆర్వో డిమాండ్ చేసినట్లు, రైతు శేఖర్ ముందుగా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ప్రణాళిక ప్రకారం రూ. 5000లు ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. సోమవారం ఉదయం స్థానిక కేవీబీపురం ప్రధాన బస్టాండ్ కూడలిలోని ఐస్ ఫ్యాక్టరీ వద్ద రైతు శేఖర్ వీఆర్ఓకు రూ.5000లు ఇస్తుండగా ప్రణాళిక ప్రకారం కాపు కాసిన ఏసీబీ అధికారులు వీఆర్వో ముని రాజను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు రెవెన్యూ కార్యాలయం చేరుకుని రికార్డులను పరిశీలించారు. ఈ దాడిలో ఏసీబీ అధికారులు, ఎస్సై తదితరులు పాల్గొని విఆర్ఓను అదుపులోకి తీసుకున్నట్లు, వీఆర్వోను కోర్టుకు తరలిస్తున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దేశం గర్వించదగ్గ రాజు గొప్ప వీరుడు చత్రపతి శివాజీ అని బిజెపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు గుండాల గోపినాద్ రెడ్డి అన్నారు.. చత్రపతి శివాజీ జయంతి సందర్భం గా సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ%శీ% గర్వించి దగ్గర గొప్ప రాజు, మహావీరుడు ఛత్రపతి శివాజీ అని గుర్తు చేశారు. ముఖ్యంగా మొగల్ చక్రవర్తులను తరిమికొట్టి మహారాష్ట్ర రాజ్యాన్ని దేశం మొత్తం విస్తరింపజేసి జన రంజిక పాలన అందించిన వీరుడు చత్రపతి శివాజీ అని పేర్కొన్నారు. ఆయన వీరత్వం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, మల్ల కుప్పం శేఖర్, ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, దేసు నాగేశ్వరరావు, మునిరత్నం పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం

# నూతన తెప్పలు పనులు వేగవంతం చేయండి

## - దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వ ర్యంలో కూ.27 లక్షలతో నూతన తెప్పలు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుడు క్షేత్రం లో నారద పుష్కరిణి, పుష్కరిణిలో స్వామి అమ్మవార్ల తెప్పోత్సవం ఉత్స వాన్ని నిర్వహిస్తారు. అయితే ఈ యొక్క తెప్పోత్సవాలు అన్నింటికి టీటీడీ దేవస్థానం నుంచి తెప్పలును తెప్పించుకుని ఉత్సవాన్ని నిర్వహి స్తారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచన లతో ధర్మకర్త మండలి ఏర్పాటైన తర్వాత సమావేశంలో తీర్మానం చేసి 27 లక్షలతో స్వామికి నూతన తెప్పలు తయారవుతుందని తెలియ జేశారు. అదేవిధంగా అమ్మవారి కూడా నూతన తెప్పలు తయారు చే స్తామని తెలియజేశారు. వచ్చే మహాశివరాత్రి లోపల స్వామి అమ్మ



వార్లకు దేవస్థానం తరపున నూతన తెప్పలు తయారుచేసి ఈ మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల తెప్పోత్సవం ఉత్సవాన్ని నిర్వ హిస్తామని తెలియజేశారు. అదేవిధంగా నూతన తెప్పలు పనులులో నాణ్యత పరిమాణాలులో తగ్గకుండా చూసుకోవాల్సిన దేవస్థానం అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు కాంట్రాక్టర్ శ్రీనివాసులు ఆచారి దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును విమర్శించే స్థాయి వైసీపీకి లేదు

## - ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న బాబును ప్రజలు ఆదరిస్తారు

## - టిడిపి తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేప ట్టినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం పరితపిం చారని ఆయనను విమర్శించే అర్హత వైసిపి నేతలకు లేదని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్య క్షులు రుద్రకోటి సదాశివం అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేస్తూ తానేదో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పాటుపడినట్లుగా చెప్పుకోవడం హాస్యస్పదం అన్నారు. సభలో సీఎం ప్రసంగమంతా ఆత్మ స్తుతి, పరనింద తప్ప మరేమీ లేదన్నారు. అధి కారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా మద్య నిషేధం అమలు చేసి 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ ఈసారి ఏ ముఖం పెట్టుకుని అక్క చెల్లెమ్మల ముందుకు వెళతారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి న వారంలోగా సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీ ఉద్యోగులను ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరు వుల నీళ్లు తాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని 25 ఎంపీ స్థానా లను ఇస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి ఇప్పుడు అదే కేంద్రం వద్ద చేతులు కట్టుకొని నిలబడ్డ ఘనత వైసీపీది కాదా అన్నారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు 130 సంక్షే మ పథకాలు తెస్తే వాటిని రద్దు చేసింది వైసిపి ప్రభుత్వం కాదా అన్నారు. చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం అన్నా క్యాం టీన్, చంద్రన్న భీమా సుఖీభవ, నిరుద్యోగ భృతి, బిసి చేతివృత్తులు, కుల వృత్తుల వారికి ఆదరణ వంటి అనేక అద్భుత పథకాలను తెచ్చివారిని ఆదుకునింది చంద్రబాబు నాయు డు అని, రాష్ట్రంలో ఏ బీసీని అడిగినా చెబుతా రన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీల నిధులు దారి మళ్లించింది నిజం కాదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజా నేత ముఖ్యమంత్రి అంటే చంద్రబాబు నాయు డేనని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకొని, ఆంధ్ర రాష్ట్ర పేరును విశ్వవ్యాపితం చేసిన నాయ కుడు ఆయనని అన్నారు. చంద్రబాబు పేరు చెబితే పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమతో నదుల అనుసంధానం, 11 డిఎస్సీలతో ఇచ్చిన 1.50 లక్షల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ గుర్తుకు వస్తాయన్నారు. సబ్ ప్లాన్ నిధులతో ఇన్నోవా కార్లు, ఆదరణ పరికరాల పంపిణీ గుర్తుకు వస్తాయని చెప్పారు. మహిళలకు పెళ్లి కానుక, పసుపు కుంకుమతో రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు గుర్తుకు వస్తుందని తెలి యజేశారు. ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దడానికి కష్టపడ్డ చంద్రబాబు గుర్తుకు వస్తారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్ళుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేసిన చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేస్తే సూర్యుడిపై ఉమ్మి వేసినట్లు అవుతుందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు రామయ్య, విశ్వనాథం, సత్తు మధుసూదన్ యాదవ్, కరాటే చంద్ర, భక్తవత్సలం, ఆముదాల తులసీదాస్ పాల్గొన్నారు.




# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని బోధగుట్టపల్లి గ్రామానికి చెందిన హరి (24) ఆదివారం రాత్రి వెండుగోంపల్లి సమీపంలో ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొన డంతో మృతి చెందాడు. విష యం తెలుసుకున్న కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి మట్టి ఖర్చులకు రూ.15వేలు ఆర్థిక సహాయం చేశారు.



# విజయవాడ కనక దుర్గా మల్లేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరాలయ స్వర్ణశిఖర కుంభాభి షేక మహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం స్వామి వార్ల దేవస్థానం తరపున శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం అధికారులు కలిసి మల్లేశ్వరాలయ స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా దుర్గగుడి ఈవో రామారావు అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ప్రత్యేక దర్శనం నిర్వహించుకుని అనంతరం శేష వస్త్రాలతో సత్కరించి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఏఈఓ ధనపాల్, వేద పండితులు శివప్రసాద్ శర్మ, దేవస్థానం అధికారులు, పరిచారకులు తదితరులు పాల్గొన్నారు.


దుర్గా మల్లేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న దేవస్థానం చైర్మన్

# విద్యార్థిని శశి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి



**- పాలటెక్నిక్ కళాశాలలో అధ్యాపక పోస్టులను భర్తీతో హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలి**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి డిమాండ్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థిని శశి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి డిమాండ్ చేశారు. శశి మృతి కారణమైన హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేసే విచారణ చేపట్టాలని కోరుతూ సోమవారం అగ్రికల్చర్ యూనివర్సిటీ లోని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బండి చలపతి మాట్లాడుతు పాలిటెక్నిక్ కళాశాలలో ఖా ళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేపట్టాలని, హాస్టల్లో మౌలిక వసతులు కోరారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో డిప్లమో అగ్రికల్చర్ చదువు తున్న విద్యార్థిని శశి (17) మృతికి కారణం అయినా వారిని సిటింగ్ జడ్జ ద్వారా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి 3 రోజులు జరుగుతున్న కళాశాల యాజమాన్యం ఇంతవరకు విద్యార్థి మృతికి ఇటువంటి సమాధానం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కనీసం హాస్టల్లో మౌలిక వసతులు కూడా కల్పించచడం లేదని, విద్యార్థులను హాస్టల్ వార్డెన్, యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని భయపడ్డారు. ఈనెల 23 లోపు సమస్యలను పరిష్కరించి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని, విద్యార్థి మృతికి కారణమైన వారిని సస్పెండ్ చేసి, విద్యార్థినికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, వైస్ ఛాన్సలర్ లకు దశలివారీగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందజేస్తామని తెలిపారు. అనంతరం కళాశాల ఇన్చార్జికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి నవీన్, ప్రవీణ్, హరి కృష్ణ, చంద్ర నాయక్, సురేష్, తేజ, శంకర, వినోద్, మళ్ళీ, సురేష్, పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

**సిపిఐ నాయకుల డిమాండ్**



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...**ఇంటి పట్టాలు మంజూరు చేసిన నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి స్థలం చూపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలతో కలెక్టరేట్ ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ. రామానాయుడు, పి. మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల మందికి ఇల్లు మంజూరు చేశామని గొప్ప గొప్ప ప్రకటనలు చేస్తున్నారే తప్ప పేదవాడికి ఇచ్చిన పట్టాలకు స్థలం చూపించలేని పరిస్థితిలో ప్రభు త్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తిరుపతి, తిరుపతి రూరల్ మండలాలలో 35 వేలకు పైగా ఇల్లు పట్టాలు మంజూరు చేశారని ప్రజలకు అందుబాటు లేనటువంటి స్థలాలలో లేఅవుట్లు వేశారు తప్ప అక్కడ పేదలకు ఇల్లు కట్టించిన పాపాన పోలేదని కొన్ని లేఔట్ లో రైతులు అడిగిన డబ్బులు ప్రభుత్వం చెల్లించక కోర్టులకు వెళ్లారని సమస్య ఉన్న భూములు పరిష్కారం చేయకుండా అపద్దాల మాటలు చెప్పుకుంటూ పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వడం లేదని వాపోయారు. తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం గ్రామ లెక్క దాకా 612 సర్వేనెంబర్ లో 130 ఎకరాలు ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం క్లీన్ చేస్తే కొంతమంది భూకబ్జాదారులు అడ్డుకోవడంతో పేదలకు భూమి పంచకుండా ప్రభుత్వం వెనకడుగు వేసిందని అన్నా రు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోతే ఈనెల 23వ తేదీన చంద్రగిరి శాసనసభ్యులు ఇంటి వద్దకు పేద ప్రజలందరూ వెళ్లడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఇల్లు లేని వారందరూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు స్వచ్ఛందంగా అర్జీలు ఇవ్వడం జరిగింది. వారు స్పందిస్తూ 612 సర్వేనెంబర్ భూమిలో గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఉందని ప్రభుత్వమే గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్లి పరిష్కారం చేసి అక్కడే పేద ప్రజలందరికీ ఇల్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ ,చిన్నం పెంచలయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరాములు నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, ఎన్ డి రవి, కేవై రాజా, ఆర్ బలరాం, పద్మాపు రెడ్డి, సిహెచ్ శివ, కాలయ్య, మహేంద్ర, శ్రీనివాస్, రైల్వే బాల, ఎల్కే నాయుడు, అల్లా బాషా, రవి ,వెంకటేశ్ సురేష్, హరిత ,ప్రమీల, మునీశ్వర్, లక్ష్మి, రామ్మూర్తి పెద్ద ఎత్తున ఇల్లు లేని పేద ప్రజలు హాజరు కావడం జరిగింది.

# జర్నలిస్టుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**జర్నలిస్టులపై దాడులను కార్వేటినగరం మండలంలోని విలేఖరులు తీవ్రంగా ఖండించారు. కారేటినగరం ఏఎస్ఐకి జర్నలిస్టు సోదరులు వినమ్రం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మారుసాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురంలోని రాప్తాడులో ఆదివారం సీఎం జగన్ పర్యటనలో నిర్వహించిన వైసీపీ సిద్ధం బహిరంగ సభలో విధులు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై వైసీపీ అల్లరి మూకలు దాడులు నిర్వహించారు. దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న మీడియా మిత్రులపై దాడి చేయడం అమానుషమైన చర్యగా భావిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.గాండ్లమిట్టకూడదు నిరసన కార్యక్రమం చేపట్టారు.జర్నలిస్ట్ సోదరులుపాల్గొ న్నారు.



## క్రైస్తవులపై దాడుల నివారనే
# లక్ష్యంగా ఏఐసిఎఫ్ ఏర్పాటు



**ఏఐసిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల్ రాజ్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**జిల్లాలోని క్రైస్తవుల పై తరచూ జరుగుతున్న దాడులను నివారించేందుకే ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెలోషిప్‌ను ఏర్పాటు చేసినట్లు ఏఐసిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాస్టర్ పాల్ రాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఏఐసిఎఫ్ ప్రతినిధులు సోమవారం స్థానిక గురునగర్ కాలనీలోని ఏఐసిఎఫ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఏఐసిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ పాల్ రాజ్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవులపై దాడులు, అరాచకాలు పెరిగిపోతున్నాయని వాపోయారు. వీటిని అరికట్టేందుకే ఏఐసిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డేనియల్ పొలిమెట్ల రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు ఏఐసిఎఫ్ కార్యవర్గాలను ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి నూతనంగా ఏర్పాటు చేసిన జి ల్లా కార్యవర్గం తమ కార్యకలాపాలను నిర్వహిస్తు ందన్నారు. క్రైస్తవులు, పాస్టర్లు, సంఘ సేవకుల సమ స్యల పరిష్కారం కోసం ఏఐసిఎఫ్ ఓవైపు పని చేస్తూ నే, మతాలు, కులాలకతీతంగా పలు సేవా కార్యక్ర మాలు చేస్తుందన్నారు. ముఖ్యంగా అనాధాశ్రమాల్లోని వృద్ధులు, అనాధ చిన్న పిల్లలకు దుస్తుల పంపిణీ, అనాధ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, పరీక్ష సామాగ్రి తదితర వస్తువులను దశల వారీగా ఉచితంగా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. తమపై నమ్మకం ఉంచి ఏఐసిఎఫ్ జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించిన డేనియల్ పోలిమెట్లకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఈ సమావేశంలో ఏఐసిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి రాజన్ బాబు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడిని ఖండించిన
# సత్యవేడు నియోజకవర్గ విలేకరులు



**సత్యవేడు, మేజర్‌న్యూస్ :**సత్యవేడు నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులోని గాంధీ విగ్రహం వద్ద సత్యవేడు నియోజకవర్గానికి చెందిన విలేకరులు సమావేశం నిర్వహించారు.స్వతంత్ర దేశంలో పరిస్థితిని తెలియజేపుతూ గాంధీ విగ్రహంకు,సమర్ధ వంతమైన రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిస్థితిని తెలియజేపుతూ భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాప్తాడు సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండించారు.దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పురవీధులగుండా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు,సత్యవేడు పోలీస్ స్టేషన్ వినతి పత్రాలు సమర్పించారు.ఎవరు అయినా సరే జర్నలిస్టులపై దాడి చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు, వరదయ్యపాలెం, పిచ్చటూరు, నాగలాపురం,రేణిగుంట కు చెందిన పాత్రికేయులు పాల్గొన్నారు.సత్యవేడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రయ్య,ప్రధాన కార్యదర్శి సోము,ఉపాధ్యక్షుడు నాగరాజు, సలీం,ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా ఈసీ మెంబెర్ మరియు వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు,అధ్యక్షుడు సామర్లహరి, మాయారి మహేష్, నాగలాపురం నుండిరాహుల్, పిచ్చాటూరు నుండి నాగయ్య, గోపిరెడ్డి, సాహుల్,టీవీ 5 శ్రీకాంత్,ఆర్ టీవి బెల్లంకొండ వెంకటేష్,రేణిగుంట యాసిన్, శరవణ, తదితరులు పాల్గొన్నారు. విలేకరులకు మద్దతుగా టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పృథ్వీరాజ్,ఆప్ నుండి సునీల్, బీజేపీ సత్యవేడు మండల అధ్యక్షులు ముని ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియాతో పెట్టుకుంటే.. మీ గొయ్యి మీరే తొవ్వుకున్నట్లే..!



**అధికార పార్టీ నాయకులకు మీడియా ప్రతినిధుల హెచ్చరిక**

**తిరుపతి(అర్బన్)ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్)** అధికారం ఉంది కదా అని ఇష్టమొచ్చినట్టు ప్రవర్తిస్తూ మీడియాపై దాడులు చేస్తే మీ గొయ్యి మీరే తవ్వుకున్నట్లు అవుతుందని వైసిపి నాయకులు,కార్యకర్తలకు వివిధ మీడియా సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు.ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సీఎం సిద్ధం సభలో విధి నిర్వహణలో భాగంగా ఫోటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై వైసీపీకి చెందిన కార్యకర్తలు అమానుషంగా దాడికి పాల్పడ్డ ఘటనను ఖండిస్తూ..సోమవారం ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్ నుంచి బస్టాండ్ సమీపంలోని గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం ముందు దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని,మీడియా హక్కులను కాపాడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు విచ్చేసి తమ మద్దతు ప్రకటించారు.దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దౌర్జన్యాలకు, దాష్టికాలకు పాల్పడుతున్న వ్యక్తులకు,సొంత పార్టీ నేతలకు పెద్దపీట వేసి మీడియాపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారికి సహకరిస్తున్నట్లుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని,ఇలాంటి చర్యలను తక్షణమే మార్చుకోవాలని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి జగన్ మాట్లాడుతున్న సభలో విచ్చలవిడిగా ఫోటోగ్రాఫర్ పై దాడికి వైసిపి కార్యకర్తలు పాల్పడితే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.అధికార పార్టీ అండతోనే వైసిపి లోని కొందరు రౌడీ మూకలు మీడియాపై దాడులు చేస్తూ రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో పెట్టుకుంటే మీ గొయ్యి మీరే నువ్వు కున్నట్లని హెచ్చరించారు. ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల ప్రముఖనేతలు,ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న పాత్రికేయులు

## జర్నలిస్టు పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రెస్ క్లబ్ సెక్రటరీ అశోక్ కుమార్ డిమాండ్

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. ఇటీవలి కాలంలో పాత్రికేయుల పై దాడులు పెచ్చు మీరు పోతున్నాయని, సమాజ హితం కోసం నిస్వార్ధ సేవలు అందించే పాత్రికేయులపై దాడి చేయడం హేయమైన చర్య అని చిత్తూరు ప్రెస్ క్లబ్ సెక్రటరీ అశోక్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించే పాత్రికేయులు ప్రెస్ క్లబ్ సెక్రటరీ అశోక్ కుమార్, ఆంధ్రజ్యోతి పత్రిక స్టాఫ్ రిపోర్టర్ కరీం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లో వైకాపా పార్టీ నిర్వహించిన సిద్ధం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రసంగాన్ని తన విధిలో భాగంగా చిత్రీకరిస్తున్న ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైసిపి కార్యకర్తలు శ్రేణులు అమానుషంగా దాడి చేయడం సబబు కాదన్నారు. పాత్రికేయులకు రక్షణ కల్పించాల్సింది పోయి పాత్రికేయులపై దాడులకు పాల్పడడం విడ్డూరంగా ఉందన్నారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## 21న గంగమ్మ ఆలయంలో బహిరంగ వేలం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో వివిధ పనులు ఏడాది పాటు కాంట్రాక్ట్ పద్ధతిలో నిర్వహణకు ఈనెల 21వ తేదీన ఆలయ ఆవరణలో హిందూ దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మమత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అమ్మవారి భక్తులు సమర్పించే చీరలు, రవిక పీసులు సేకరించుకునే లీజ్ హక్కు, అమ్మవారి ఫోటోలు, చైన్లు వంటి వగైరాలు విగ్రయించే కౌలు హక్కుల కోసం ఈ బహిరంగ వేలం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ వేలంలో పనులు దక్కించుకున్న వారు వేలం పాట నిర్వహణ తేదీ 21 నుంచి 2025 ఫిబ్రవరి 20వ తేదీ వరకు లీజ్, కౌలు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకుఏ ఆలయ కార్యాలయంలో పని వేళల్లో సమప్రందించి వివరాలు పొందవచ్చని తెలిపారు.

## వలంటీర్ల సేవలు మరువలేనివి



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** గ్రామ సచివాలయ వాలంటీర్ల సేవలు మరువలేనివని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వాలంటీర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల పనితీరు వలన జిల్లాలో రొంపిచెర్ల మండలం పెన్షన్ల పంపిణీలో ఎల్లప్పుడూ ముందంజ లో ఉందన్నారు. మండలంలో 167 మంది వాలంటీర్లకు ప్రభుత్వం సత్కారాలకు ఎంపిక చేసిందన్నారు. దీనిలో భాగంగా వాలంటీర్లకు ప్రశంసా పత్రం ఇచ్చి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ శేఖర్, ఎంపీడీవో రెడ్డప్పాచ్చారి, ఈఓఆర్డీ రాజేంద్ర, సర్పంచులు ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, అన్సర్ బా, జీవలత, ఎంపీటీసీ లక్ష్మీ కమలాకర్ రెడ్డి, సిరాజున్నిసా, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చీర్ల కిరణ్ ఘన సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు గా ఎన్నికైన చీర్ల కిరణ్ ను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిటిడి ఎంప్లాయిస్ అసోసియేషన్, టిటిడి కళ్యాణకట్ట, ఉద్యోగ సంఘం నాయకులు, వెంకీపురం పవన్, శివ, చిన్ని, పెరుమాళ్, శ్రీహరి, సునీల్, తేదీశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, హేమలత బ్యాంకు డైరెక్టర్లు గజమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



# హారతులిస్తూ.. ఆత్మీయత పంచుతూ..!

- సంక్షేమ సారథికి మరోసారి పట్టం కడతామన్న జనం
- పిచ్చి నాయుడు పల్లిలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** "ప్రతి పల్లెలో పర్యటిస్తూ.. కనిపించే ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్ల అక్కడి జనం ఆత్మీయతను పంచి ప్రతి గడపలో హారతులు పట్టి స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని మాట ఇచ్చారు." చంద్రగిరి మండలం పిచ్చి నాయుడు పల్లిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలకు పూజలు చేసిన తర్వాత ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ జాబితాలను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించి గజ మాలతో సత్కరించారు. గడప గడపలో ప్రతి ఇంటా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును అక్కడి జనం గుర్తు చేసుకున్నారు.

**అంతటా.. అపూర్వ స్వాగతం..**

చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి, జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల అక్కడి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏబీఎన్ ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండించిన ఎమ్మెల్సీ డా..కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్ న్యూస్:** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై జరిగిన దాడిపై ఎమ్మెల్సీ డా..కంచర్ల శ్రీకాంత్ సోమవారం స్థానిక బస్టాండ్ కూడలిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జరిగిన దాడిని ఖండించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ... అనంతపురంలోని రాప్తాడు లో ఆదివారం జరిగిన వైసిపి బహిరంగ సభలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడిని ఖండించారు. ఇది ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధమైన ధమనకాండ అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులపై ఇటువంటి దాడి నీచమైనదని, సాక్షాత్తు సీఎం పాల్గొన్న బహిరంగ సభలో ఇలా పత్రిక ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం భారత రాజ్యాంగ విలువలకు వ్యతిరేకం అన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన రౌడీ మూకలను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇకమీదట ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా తగు కట్టుదిట్టమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి శ్రీనాథ్ కోరారు. తోపాటు కుప్పం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నేతలపై తప్పుడు కేసులు బనాయించి రౌడీషీటర్లు పెట్టి ఎన్నికలకు దూరం చేసేందుకు అధికార వైసిపి ప్రయత్నిస్తుందని అది సరికాదని దయవుంచి తప్పుడు కేసులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని డీఎస్పీని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కోరారు.

## గ్రామ సచివాలయాలు

# రాష్ట్ర అభివృద్ధికి మొదటి బాటలు

## :ఎమ్మెల్యే వెంకటేగౌడు

**గంగవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నో అభివృద్ధి పథకాలలో భాగంగా సచివాలయ వ్యవస్థ అనేది రాష్ట్ర అభివృద్ధికి మొదట బాటలు వేశాయని పలమనేరు శాసనసభ్యులు ఎం వెంకటే గౌడ పేర్కొన్నారు. మండలంలోని కీలపల్లి నందు రూ.43.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనంను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాలన్న తపనతోనే గ్రామ సచివాలయ వ్యవస్థకు అంకురార్పణ చేయడం జరిగింది.. అభివృద్ధి ఫలాలు, పరిపాలనను పల్లెల్లో ప్రతి గడప దగ్గరికీ చేర్చాలనే లక్ష్యంతో దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మన రాష్ట్రంలో గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి దాదాపుగా 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500 సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామని అన్నారు. అనంతరం పొన్నమాకులపల్లి ఉన్నత పాఠశాల నందు రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు గదులు ప్రారంభించడం జరిగింది. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో సాంకేతిక పరిజ్ఞానంతో విద్యనందిస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలు సద్వినియోగించుకొని మంచి మార్కులుతో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణ, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రహ్లాద, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు గిరి రాజారెడ్డి, జె సి ఎస్ అధ్యక్షులు వినోద్ కుమార్ రెడ్డి, కేలపల్లి ఎంపీటీసీ నాగేందర్ రెడ్డి, కీలపల్లి సర్పంచ్ రెడ్డప్ప రెడ్డి, మండల నాయకులు, మండల అధికారులు, కార్యకర్తలు, ప్రజలుపాల్గొన్నారు.


